
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
పల్నాడు జిల్లా వార్తలు
7
శుక్రవారం 15 ఆగస్టు 2025





బెల్లంకొండ జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో నిలిచిన వర్షపు నీరు

అమరావతి : ధ్యానబుద్ధ ఘాట్ పై నుంచి ప్రవహిస్తున్న వరద నీరు

భారీ వర్షం.. నష్టం కష్టం

- ❖ చెరువుల్లా మారిన పొలాలు
- ❖ ఉధృతంగా ప్రవహిస్తోన్న కృష్ణమ్మ
- ❖ కొనసాగుతోన్న అల్పపీడన ప్రభావం
- ❖ పెట్టుబడి వర్షార్పణమేనని రైతుల ఆవేదన

అల్పపీడన ప్రభావం జిల్లాను వీడలేదు. గురువారం వరుణుడి ప్రభావం అంతగా లేకపోయినా అక్కడక్కడ ఓ మోస్తరు వర్షాలు పడ్డాయి. బుధవారం అర్ధరాత్రి పలు ప్రాంతాల్లో భారీగా వర్షం పడింది. వర్షాలతో వాగులు, డ్రెయిన్లు పొంగి ప్రవహిస్తు న్నాయి. దీంతో పొలాల్లోని నీరు బయటకు పోయే మార్గం లేకుం డా పోయింది. మూడు రోజులుగా చేలు చెరువుల్లా మారాయి. పెట్టుబడులు వర్షార్పణమేనని రైతులు కన్నీటి పర్యంత మవుతున్నారు. ఇప్పటికి రెండు సార్లు సాగు చేపట్టి తీవ్రంగా నష్టపోయిన తమను ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు. మూడు రోజులుగా కురిసిన వర్షాలతో జిల్లా కేంద్రాలైన గుంటూరు, బాపట్ల, నరసరావుపేటలతో పాటు పలు పట్ట ణాలు, గ్రామాల్లోని లోతట్టు ప్రాంతాలు గురువారం కూడా ముంపులోనే ఉండటంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. ముంపు నుంచి తేరుకున్న ప్రాంతాల్లో అపరిశుభ్రతతో దుర్వాసనతో ప్రజలు అల్లాడిపోతున్నారు. శ్రీశైలం నుంచి ప్రకాశం బ్యారేజీ జలాశయాల వరకు వరద కొనసాగుతుండటంతో వచ్చిన నీటిని వచ్చినట్లుగా దిగువకు విడుదల చేస్తు న్నారు. దీంతో కృష్ణమ్మ ఉధృతంగా ప్రవహి స్తోంది. నదీ తీరంలో గ్రామస్థులను, రైతులను అధికారులు అప్రమత్తం చేస్తున్నారు.

పొంగి ప్రవహిస్తోన్న వాగులు.. రాకపోకలకు అంతరాయం

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

ఎన్నో ఒడిదు డుకుల మధ్య ఆలస్యంగా ఖరీఫ్ సేద్యానికి సిద్ధమైన అన్నదాతలను ఎడతెరిపి లేకుండా కురిసిన వానలు కోలుకోకుండా చేశాయి. మొన్నటి వరకు తీవ్ర వర్షాభావంతో సాగు చేసిన పంటలు బెట్టకు వచ్చాయి. ప్రస్తుత వర్షాలతో పంటలు నీటి మునిగాయి. జిల్లాలో పంటలకు అపార నష్టం వాటిల్లింది. వర్షాలు కొనసాగుతాయని వాతావరణ శాఖ ప్రకటించడంతో రైతులకు కంటిమీద కును కు లేకుండా పోతోంది. రికార్డు స్థాయిలో వర్షపాతం నమోదు కావడంతో వాగులు, కా ల్వలు, డ్రెయిన్లు పొంగిపొర్లి పంట పొలా లను ముంచెత్తాయి. పొలాల్లో నిలిచిన నీటిని బయటకు పంపేందుకు అవస్థలు పడుతున్నారు. వర్షాలతో వరి విత్తనాలు చల్లిన రైతులు తీవ్రంగా నష్టపోయారు. కొన్ని చోట్ల మొలకెత్తిన వరి నారు వర్షాలకు కొట్టుకుపోయింది. భారీ వర్షాలకు నారు కోసం చల్లిన విత్తనాలు కొన్ని ప్రాంతాల్లో కొట్టుకుపోయాయి. ఆదిలోనే వరి రైతులకు వర్షాలు నష్టాన్ని మిగిల్చాయి. గురువారం తెల్లవారుజాము నుంచి నాదెండ్ల మండల పరిధిలో కుప్పగం జి వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నది. చిలకలూరిపేట నుంచి శివ ప్రియనగర్ మీదుగా గణపవరం మార్గంలో ఉన్న కుప్పగంజి వాగు చప్టాపై నుంచి (మిగతా 10లో)




నరసరావుపేట : ఉధృతంగా ప్రవహిస్తున్న వల్లెపు చెరువు అలుగు



తెనాలి నియోజకవర్గంలో రోడ్డు పనులకు సంబంధించిన వివరాలను అధికారుల నుంచి తెలుసుకుంటున్న మంత్రి మనోహర్



కొల్లూరు : అరవింద వారధి వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న వరద



సాగర్ 26 క్రస్ట్‌గేట్ల ద్వారా విడుదలవుతున్న నీరు

వరద.. విడుదల

- సాగర్ నుంచి 26 క్రస్ట్‌గేట్ల ద్వారా..
- ప్రకాశం బ్యారేజీ వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక



ప్రకాశం బ్యారేజి దిగువకు ఉధృతంగా ప్రవహిస్తున్న నీరు

విజయపురిసౌత్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): అల్పపీడనం ప్రభావంతో గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల పరిధిలో కురుస్తోన్న భారీ వర్షాలతో ప్రాజెక్టులకు భారీగా వరద ప్రవాహం కొనసాగుతోంది. శ్రీశైలానికి వస్తున్న వరద వచ్చినట్లు దిగువకు విడుదల చేస్తున్నారు. దీంతో నాగా ర్జున సాగర్, పులిచింతల, ప్రకాశం బ్యారేజీల నుంచి కూడా నీటిని దిగువకు విడుదల చేస్తుండటంతో కృష్ణమ్మ ఉధృతంగా ప్రవహిస్తోంది. సాగర్ జలాశయానికి శ్రీశైలం నుంచి గురువారం 1,72,774 క్యూసెక్కుల వరద నీరు వస్తుండడంతో ప్రాజెక్ట్ అధికారులు 26 క్రస్ట్‌గేట్ల ద్వారా దిగువకు నీటిని విడుదల చేశారు. సాగర్ జలాశయం నీటిమట్టం 587.50 అడుగులు ఉంది. ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 29,534, కుడి కాల్వ ద్వారా 1540, 26 క్రస్ట్ గేట్లను 5 అడుగుల మేర ఎత్తి 2,03,762 మొత్తం ఔట్‌ఫ్లో 2,37,056 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

పులిచింతలకు 2,33,519 క్యూసెక్కులు..

రెంటచింతల, అచ్చంపేట: సత్రశాలలోని కృష్ణానదిపై నిర్మించిన సాగర్ టెయిల్‌పాండ్ విద్యుత్ ప్రాజెక్టుకు చెందిన 13 రేడియల్ క్రస్ట్ గేట్లను 3.5 మీటర్ల మేర ఎత్తి పులిచింతలకు 2,33,519 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. రిజర్వాయర్‌లో 74.48 మీటర్ల మేర నీరుంది. పులిచింతల ప్రాజెక్టుకు ఎగువ నుంచి 3,09,480 క్యూసెక్కుల నీరు వస్తోంది. ఎనిమిది గేట్లను నాలుగు అడుగుల మేర ఎత్తి 2,34,874, పవర్ జనరేషన్ ద్వారా 16,600 క్యూసెక్కులు, లీకుల ద్వారా 400 మొత్తం 2,51,874 క్యూసెక్కుల నీరు దిగువ కృష్ణకు విడుదల అవుతుంది.



రొంపిచర్ల ప్రాంతంలో వర్షానికి కొట్టుకుపోయిన వరి నారుమడి



అమరావతి మండలం పెదమద్దూరులో దెబ్బతిన్న పత్తిపైరు



కొల్లూరు మండలం తిప్పలకట్ట వద్ద కోతకు గురవుతున్న పంట పొలాలు



వేడుకల కోసం సిద్ధమైన వేదిక

స్వాతంత్ర్య దినోత్సవానికి ముస్తాబు

- పోలీసు కవాతు మైదానంలో భారీగా ఏర్పాట్లు
- పరిశీలించిన కలెక్టర్ అరుణ్‌బాబు, ఎస్పీ శ్రీనివాసరావు



ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ అరుణ్‌బాబు, ఎస్పీ శ్రీనివాసరావు

నరసరావుపేట, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): జిల్లా స్థాయిలో స్వాతంత్ర్య దిన వేడుకలకు కలెక్టరేట్ సమీపంలోని పోలీసు కవాతు మైదానం ముస్తాబైంది. వేడుకల నిర్వహణకు అధికారులు భారీగా ఏర్పాట్లు చేశారు. శుక్రవారం ఉదయం 9 గంటలకు వేడుకలు ప్రారంభం కానున్నాయి. పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారని అధికారులు తెలిపారు. పోలీసు, ఎన్‌సీసీ క్యాడెట్ల నుంచి మంత్రి గౌరవ వందనం స్వీకరించనున్నారు. మంత్రి నాదెండ్ల స్వాతంత్ర్య దినోత్సవ సందేశం అనంతరం స్వాతంత్ర సమరయోధులకు సత్కారం, విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికల పంపిణీ తదితర కార్యక్రమాలకు ఏర్పాట్లు జరిగాయి. కవాతు మైదానంలో వివిధ ప్రభుత్వ శాఖలు ప్రత్యేకంగా స్టాల్స్‌ను ఏర్పాటు చేస్తున్నాయి. విద్యా, గృహనిర్మాణ, పౌరసరఫరాలు, అటవీ, వ్యవసాయ తది తర శాఖల శకటాలను ప్రదర్శనకు అధికారులు సిద్ధం చేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కవాత్ మైదానం వద్ద పోలీసు శాఖ భారీగా బందోబస్తు ఏర్పాటు చేసింది. కలెక్టర్ అరుణ్‌బాబు, ఎస్పీ శ్రీనివాసరావు గురువారం ఆయా ఏర్పాట్లను పరిశీలించారు. వీఐపీ, వీవీఐపీ గ్యాలరీలు, ప్రభుత్వ స్టాల్స్ ఏర్పాటు చేసే ప్రాంగణాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కలెక్టర్ వెంట జేసీ సూరత్, డీఆర్‌వో మురళి, ఆర్డీవో మధులత తదితరులు ఉన్నారు.

స్త్రీ శక్తికి... సిద్ధం

- ◆ నేడు కార్యక్రమం ప్రారంభం
- ◆ మహిళల ఉచిత ప్రయాణానికి శ్రీకారం
- ◆ జిల్లాలో ఉచిత ప్రయాణానికి 399 బస్సులు
- ◆ స్థానిక ప్రజాప్రతినిధులకు ఆర్టీసీ ఆహ్వానాలు
- ◆ జీరో టిక్కెట్‌కు టిమ్ మిషన్‌లో సాఫ్ట్‌వేర్ అప్‌డేట్
- ◆ గుర్తింపు కార్డుతోనే ఉచిత ప్రయాణం

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

సూపర్ సిక్స్‌లో హామీ ఇచ్చిన మేరకు మహిళల ఉచిత ప్రయాణానికి ప్రభుత్వం సిద్ధమైంది. స్త్రీ శక్తిగా ఈ పథకానికి ప్రభుత్వం నామకరణం చేయగా 15న స్వాతంత్ర్య దినోత్సవం రోజున సాయంత్రం ప్రారంభోత్సవానికి ఆర్టీసీ సన్నాహాలు చేస్తోంది. ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణానికి ఆర్టీసీ సర్వం సిద్ధం చేసింది. ముందుగా సీఎం చంద్రబాబు విజయవాడలో ఈ పథకాన్ని ప్రారంభించిన తర్వాత గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లా కేంద్రాల్లో ఆయా ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో ప్రారంభిస్తామని జిల్లా ఇన్‌చార్జి ప్రజారవాణాధికారి (డీపీటీవో) సామ్రాజ్యం గురువారం తెలిపారు. ఇందుకు సంబంధించి జిల్లాల్లో ఎక్కడికక్కడ డిపోల్లో ఆర్టీసీ అధికారులు ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే ఆర్టీసీ యంత్రాంగం నిర్దేశించిన ఉచిత బస్సుల్లో ఉచిత ప్రయాణానికి అవసరమైన ఏర్పాట్లు జరిగాయి. మహిళలకు ఉచిత ప్రయాణంలో భాగంగా జీరో టిక్కెట్ అందించనున్నారు. ఈ టిక్కెట్‌కు సంబంధించి టిమ్ మిషన్లలో సాఫ్ట్‌వేర్‌ను అప్‌డేట్ చేశారు. జీరో టిక్కెట్ జారీపై కండక్టర్లకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు ఇప్పటికే ఆర్టీసీ అధికారులు నిర్వహించారు. అయితే ఉచిత ప్రయాణం పొందే మహిళలు ఈ రాష్ట్రానికి చెందిన వారేనని ఆధార్ వంటి ఏదో ఒక గుర్తింపు కార్డు తప్పనిసరిగా చూపించాల్సి ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు. జిల్లా పరిధి అధిక శాతం గ్రామీణ నేపథ్యం కలిగి ఉండడం, దాదాపు 75 శాతం ఊళ్లకు పల్లె వెలుగు సర్వీసులే నడుస్తుండడం వల్ల మహిళలకు పెద్దఎత్తున లబ్ధి చేకూరనున్నది. అన్ని చోట్లా స్త్రీశక్తి పథకం మార్గదర్శకాల గురించి మహిళలకు (మిగతా 10లో)



నరసరావుపేట ఆర్టీసీ బస్టాండ్

చెరువునూ రాసిచ్చేశారు

- ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు
- యజమానులైన వైసీపీ నేతలు
- వెలుగుచూస్తోన్న భూ బాగోతాలు

పిడుగురాళ్ల, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): అధికా రం అండ ఉంది.. అడిగేవారెవరు.. అన్నట్లుగా గత వైసీపీ హయాంలో నేతల భూబాగోతాలు ఒక్కోటివెలుగులోకి వస్తున్నాయి. అద్దంకి-నార్కెట్ పల్లి రహదారి పక్కనే విలువైన ప్రభుత్వ స్థలా లను, ఆ పక్కనే ఉన్న పెద్ద చెరువుకు సైతం యజమానులైన విషయం రెవెన్యూ అధికారుల విచారణలో బహిర్గతమైంది. మే 18న పిడుగు రాళ్లలో జరిగిన సమీక్షలో కలెక్టర్ అరుణ్‌బాబు భూ అక్రమాలపై రైతుల తో కమిటీ వేసి నిగ్గు తేల్చనున్నట్లు ప్రకటిం చారు. ఆ దిశగా రెవెన్యూ అధికారులు చేపడు తున్న విచారణలో ఒక్కొక్కటి విషయం వెలుగు లోకి వస్తుంది. అధికారం వచ్చి న ఏడాదిలోపే కొందరు వైసీపీ నేతలు అప్పటి రెవెన్యూ అధికారులపై ఒత్తిడి తెచ్చారో.. ఆమ్యా మ్యాలకు అధికారులు మెత్తబడ్డారో.. తెలియదు కానీ పెద్దచెరువునే కొందరు నేతలకు రాసిచ్చా రు. అప్పట్లో రెవెన్యూ అధికారిగా పనిచేసిన భాస్కర రావు మొదలు తర్వాత వచ్చిన అధికా రులు కూడా భూభాగోతంలో పాత్రదారులే. ప్రభుత్వ భూములు, స్థలాలను గత ఐదేళ్లలో నమోదు చేయించుకున్న వారిలో కౌన్సిలర్లు, మున్సిపాల్టీలో కీలక పదవి అలంకరించిన వారు ఉన్నారు.



ఆక్రమణకు గురైన పిడుగురాళ్లలోని పెద్ద చెరువు ప్రదేశం

ఆంధ్రజ్యోతి కథనంతో విచారణ వేగవంతం

వైసీపీ హయాంలో గురజాల నియోజకవర్గంలో జరిగిన భూబాగోతం 'భూఆక్రమణలపై విచారణ ఎప్పుడో' అన్న కథనం గత నెల 22న ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి కలెక్టర్ స్పందించారు. గురజాల ఆర్డీవో ద్వారా విచార ణకు ఆదేశించారు. దీంతో ఒక్కొక్క మండలంలో ఒక్కో విధంగా జరిగిన భూఆక్రమ ణలపై రెవెన్యూ అధికారులు నివేదికలు సిద్ధం చేస్తున్నారు. పిడు గురాళ్లకు చెందిన సర్వే నెంబరు 467లో ఉండా ల్సిన భూమి కన్నా 2 ఎకరాల 6 సెంట్లు అదనపు విస్తీర్ణం, సర్వేనెంబరు 469/బీలో 21.5 సెంట్లు అదనపు విస్తీర్ణం, సర్వే నెంబరు 478ను విభజించి 478/2లో కొత్తగా ఓ రైతును సృష్టించి భూమి నమోదు చేశారని అధికారుల విచారణలో తేలింది. ఆర్టీసీ బస్టాండ్ వెనుక, బైపాస్ రహదారికి మధ్యలోని సర్వే నెంబరు 579లో 131.80 ఎకరాల పెద్ద చెరువును కొందరు వారస త్వ భూమిగా నమోదు చేసుకున్నారని అధికా రులు గుర్తించారు. సర్వే నెంబరు 84లో 8.88 ఎకరాలకు 11 ఎకరాల విస్తీర్ణాన్ని నమోదు చేశారు. సర్వే నెంబరు 472లో 472/2బీగా కొత్త నెంబరును సృష్టించారు. గురజాల మండలం పులిపాడు, దైద, గొట్టిముక్కల గ్రామాలతో పా టు మాచవరం మండలం వేమవరం, మోర్జం పాడు, రేగులగడ్డ, వెల్లంపల్లి గ్రామాల్లో కొన్ని సర్వే నెంబర్లలో ఉండాల్సిన విస్తీర్ణం కన్నా అద నపు విస్తీర్ణం నమోదైనట్లు అధికారులు గుర్తిం చారు. దాచేపల్లి మండలం తంగెడ, పొందుగలలో ప్రభుత్వ భూములను సైతం వైసీపీ నేతలు తమ పేర్లతో నమోదు చేయించుకు న్నారు. ప్రభుత్వ పాఠశాలకు చెందిన స్థలాన్ని కూడా ఆన్‌లైన్‌లో నమోదు చేయించు కు న్నారు. మరికొద్ది రోజుల్లో భూభాగోతాలపై రెవె న్యూ అధికారులు నివేదిక రూపంలో కలెక్టర్‌కు అంద జేసే పనిలో నిమగ్నమై ఉన్నారు.

సమస్య ఉంటే ఫిర్యాదు చేయవచ్చు

- జిల్లా ట్రెజరీ ఆఫీసర్ శ్రీనివాసరావు



పిడుగురాళ్ల, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): జీతభత్యాలు, పెండింగ్ బిల్లుల నగదు వంటి సమస్యలపై ప్రభుత్వ ఉద్యోగులు ఫిర్యాదు చేయవచ్చని జిల్లా ట్రెజరీ ఆఫీసర్ శ్రీనివాసరావు తెలిపారు. పిడుగురాళ్లలోని ట్రెజరీ కార్యాలయాన్ని గురువారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏదైనా సమస్య ఉన్నా నేరుగా ఎస్‌టీవోలను కలవాలని, ట్రెజరీ పేరు చెప్పి దోచుకునేవారు ఎవరైనా ఉంటే నేరుగా తనకు రాతపూర్వకంగా, ఫోన్‌లో గాని ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఆయా సమస్యలపై సంబంధిత శాఖ డీడీవోలు ఆయా పరిధిలోని ఎస్‌టీవో కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు. కొన్నిచోట్ల ఆయా శాఖలకు సంబంధించి డీడీవోలు రాకుండా దిగువ స్థాయి సిబ్బందిని పంపించడం సమంజసం కాదన్నారు. పిడుగు రాళ్ల, రాజుపాలెం, సత్తెనపల్లి, మాచర్ల, గురజాల, పెదకూరపాడు, నరసరావుపేట, చిలకలూ రిపేట, వినుకొండ సబ్ ట్రెజరీ కార్యాలయాలకు భవనాలు ఉన్నాయన్నారు. ఎస్‌టీవోలు కూడా పూర్తిస్థాయిలో ఉన్నారని శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల ఎస్‌టీవో మరియమ్మ ఉన్నారు.

స్మార్ట్ మీటర్లపై గృహ విద్యుత్ వినియోగదారులకు
అవగాహన కల్పించాలి
- గృహ వినియోగదారులకు అభ్యంతరాలుంటే నచ్చచెప్పండి
- ఏపీ సీపీడీసీఎల్ టెక్నికల్ డైరక్టర్ మురళీకృష్ణయాదవ్

సత్తెనపల్లి, పిడుగురాళ్ల, నడికుడిలో రైళ్ల స్టాపేజ్‌ల పునరుద్ధరణ
8

గాంధీజీ.. గుర్తులు
- స్వాతంత్ర్య సంగ్రామంలో మహాత్ముడి పర్యటనలు



10

కడప అడ్డాలో.....టీడీపీ జెండా

- ఎమ్మెల్యే యరపతినేని



పిడుగురాళ్ల, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): కడప జిల్లా వైఎస్ ఇలాఖాలో 50 ఏళ్ల అరాచకాలకు, హింసకు ప్రజాస్వామ్య పద్ధతిలో జరిగిన ఎన్నికలతో తెరపడిందని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పులివెందుల, ఒంటిమిట్ట జడ్‌పీటీసీకి జరిగిన ఉప ఎన్నికలలో టీడీపీ అభ్యర్థులు విజయం సాధించడం పట్ల ఎమ్మెల్యే యరపతినేని సంతోషం వ్యక్తం చేస్తూ 40 ఏళ్లుగా ప్రజాస్వామ్యానికి పాతర వేస్తూ ఎవరినీ పోటీ చేయనీయకుండా ఓటింగ్‌లో పాల్గొనకుండా రిగ్గింగ్ చేసి గెలుస్తూ తమది గొప్ప కుటుంబం అని చెప్పుకునే వైఎస్ కుటుంబం పులివెందులలో డిపాజిట్ కూడా తెచ్చుకోలేక పోయిందన్నారు. కొన్ని దశాబ్దాలుగా ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ ఓటింగ్‌లో పాల్గొనకుండా ప్రజాస్వామ్యానికి పాతర వేస్తూ హత్యలు, దాడులు, ఆస్తుల ధ్వంసం వంటి చరిత్రతో గెలుస్తూ వచ్చిన జగన్‌రెడ్డికి ఇప్పుడు ప్రజాస్వామ్య పద్ధతిలో జరిగిన ఎన్నికలను చూసైనా బుద్ధి తెచ్చుకోవాలన్నారు. చంద్రబాబు వయసును కూడా గుర్తెరగకుండా మాట్లాడటం సిగ్గుచేటన్నారు. జగన్, చంద్రబాబుతో పోటీ పడి ఇప్పుడైనా తిరుపతి మెట్లు ఎక్కగలడా అని ప్రశ్నించారు. రాబోయే ఎన్నికలలో కూడా ప్రజాస్వామ్యాన్ని బతికించి అరాచక పార్టీలను భూస్థాపితం చేయాలని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఓటర్లను, ప్రజలను కోరారు.

ఎన్నికల ఫలితాలతో జగన్‌కు నిద్రలేని రాత్రులు

- ప్రత్తిపాటి ఎద్దేవా



చిలకలూరిపేట, ఆగస్టు14 (ఆంధ్రజ్యోతి): ప్రజాగ్రహం పెల్లుబికితే డిపాజిట్లు గల్లంతేనని జగన్‌కు ఉప ఎన్నికల ఫలితాలతో తెలిసొచ్చిందని, ఇక ఆయనకు నిద్రలేని రాత్రులేనని స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు గురువారం అన్నారు. తన క్యాంపు కార్యాలయంలో ప్రత్తిపాటి విలేకరులతో మాట్లాడుతూ, వైఎస్ కుటుంబం నాలుగు దశాబ్దాలుగా పులివెందులలో నడిపించిన రాజారెడ్డి రాజ్యాంగానికి ఉప ఎన్నికల ఫలితాలతో శుభం కార్డు పడిందని చెప్పారు. పులివెందుల గడ్డ తన కబంధ హస్తాల నుంచి జారిపోవడంపై జగన్ రగలిపోతున్నాడని, ఉపఎన్నికలు ప్రజాస్వామ్యయుతంగా జరగలేదని గొంతుచించుకునే ముందు తన హయాంలో జరిగిన ప్రతి ఎన్నికపై జగన్ ఒక్కసారి ఆత్మావలోకనం చేసుకోవాలని అన్నారు. పులివెందుల, ఒంటిమిట్టలో టీడీపీ అభ్యర్థుల్ని గెలిపించి అరాచకశక్తుల ఆటకట్టించిన అక్కడి ప్రజానీకానికి ధన్యవాదాలు తెలిపారు.

17న స్కూల్ గేమ్స్ వాలీబాల్ ఎంపికలు

గుంటూరు (క్రీడలు) ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి) ఉమ్మడి గుంటూరు జిల్లా స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఉర్దూ పాఠశాలలో జరగవలసిన వాలీబాల్ పోటీలు వర్షం కారణంగా వాయిదా పడినట్టు జిల్లా కార్యదర్శి ఎం రవి తెలిపారు. మరలా ఈ పోటీలను వేజెండ్ల జిల్లా పరిషత్ పాఠశాలలో ఈ నెల 17న నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అండర్-15 బాల బాలికల విభాగంలో జరగనున్న ఈ పోటీలకు ప్రతి పాఠశాల నుంచి ఇద్దరు క్రీడాకారులు మాత్రమే ఎంపికకు హాజరు కావాలన్నారు. ఇతర వివరాలకు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు వెంకటేశ్వరరావుని (9912110749) సంప్రదించాలని కోరారు.

స్మార్ట్ మీటర్లపై గృహ విద్యుత్ వినియోగదారులకు అవగాహన కల్పించాలి

ఏపీ సీపీడీసీఎల్ టెక్నికల్ డైరక్టర్ మురళీకృష్ణయాదవ్



సమావేశంలో మాట్లాడుతున్న డైరక్టర్ మురళీకృష్ణయాదవ్, పక్కన ఎస్ఈ రమేష్, హాజరైన అధికారులు

గుంటూరు, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): కొత్తగా ఏర్పాటు చేయనున్న స్మార్ట్ మీటర్లపై గృహ విద్యుత్ వినియోగదారులకు అవగాహన కల్పించాలని ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ సంస్థ టెక్నికల్ డైరక్టర్ ఆవుల మురళీకృష్ణ యాదవ్ అధికారులకు సూచించారు. గుంటూరు విద్యుత్ భవన్‌లోని స్కాడా సమావేశ మందిరంలో గుంటూరు సర్కిల్ ఆపరేషన్ ఎస్ఈ చల్లా రమేష్‌తో కలిసి గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. స్మార్ట్ మీటర్లపై ఉన్న అపోహలను తొలగించేలా వినియోగదారులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ముందుగా ప్రభుత్వ కార్యాలయాలు, వాణిజ్య సంబంధిత కనెక్షన్‌లకు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయటమే తొలి ప్రాధాన్యంగా ఉండాలని స్పష్టం చేశారు. సాంకేతిక అంతరాయాలపై ఫిర్యాదులొస్తున్నాయని, అటువంటి సమస్యలేకుండా చూడాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో అధికారులు, సిబ్బంది నిరంతరం పర్యవేక్షించి విద్యుత్ సరఫరాలో లో వోల్టేజ్ సమస్యలు లేకుండా చూడాలని స్పష్టం చేశారు. అలానే వినియోగదారుల నుంచి ప్రభుత్వం ఎప్పటికప్పుడు అభిప్రాయసేకరణ చేస్తోందని, విద్యుత్‌శాఖ పనితీరుపై ప్రజల్లో ప్రస్తుతం 70 శాతంగా ఉందని, దాన్ని 80 శాతానికి పైగా పెంచాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్ పనుల్లో పురోగతిని అడిగి తెలుసుకున్నారు. సమీక్షా సమావేశంలో సంస్థ ఫైనాన్స్ డైరక్టర్ వెంకటేశ్వర్లు, గుంటూరు టౌన్-1 ఆపరేషన్ ఈఈ తిరుమలశెట్టి శ్రీనివాసబాబు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

తాడేపల్లిలో యూకో బ్యాంక్ జోనల్ కార్యాలయం



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న అధికారులు

తాడేపల్లి టౌన్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): కోల్‌కతా ప్రధాన కేంద్రంగా నడుస్తున్న యూకో బ్యాంక్ ఆంధ్రప్రదేశ్‌లో విజయవాడ జోనల్ కార్యాలయాలన్ని తాడేపల్లి మణిపాల్ ఆసుపత్రి ఎదురుగు గురువారం యూకో బ్యాంక్ ఎండి అండ్ సీఈవో అశ్వనికుమార్ వర్చువల్‌గా పాల్గొని లాంఛనంగా ప్రారంభించారు. డిప్యూటి జనరల్ మేనేజర్ మరియు జోనల్ మేనేజర్ ఎస్ శరవణన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డిప్యూటి జోనల్ హెడ్ అండ్ ఏజీఎం ప్రశాంతకుమార్, అధికారులు పాల్గొన్నారు. సీఈవో అశ్వనికుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం 48 బ్రాంచ్‌లు ఉన్నాయన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో 8 బ్రాంచ్‌లు, ఉమ్మడి కృష్ణా జిల్లాలో 9 బ్రాంచ్‌లు ఉన్నాయన్నారు. త్వరలో మరో 8 బ్రాంచ్‌లు ప్రారంభం కాబోతున్నాయని తెలిపారు. యూకో బ్యాంక్ తరఫున ప్రస్తుతం సుమారుగా రూ.49160 కోట్ల టర్నోవర్ ఉందని దాన్ని మరింత పెంచుతామని జోనల్ మేనేజర్ శరవణన్ తెలిపారు. వినియోగదారులకు అన్ని పథకాలను యూకో బ్యాంక్ చేరువ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నగర ప్రముఖులు స్థానికులు పాల్గొన్నారు.

జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ అధికారిగా సీహెచ్ ఆశారాణి



గుంటూరు(తూర్పు), ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి గుంటూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లాల జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ అధికారిగా సీహెచ్ ఆశారాణిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. విజయవాడలో కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆమె జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్‌గా పదోన్నతి పొందారు. గుంటూరు కార్మిక శాఖ కార్యాలయంలో గురువారం ఆమె బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆశారాణి మాట్లాడుతూ గతంలో గుంటూరు, తెనాలి ప్రాంతాల్లో సహాయ కమిషనర్ ఆఫ్ లేబర్‌గా విధులు నిర్వహించానని, పదోన్నతిపై జోన్‌కు రావడం సంతోషంగా ఉందన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే కార్మికులు నేరుగా కలవచ్చన్నారు. ఈ శ్రమ్ పోర్టల్‌లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు.

మద్యానికి బానిసైన యువకుడి ఆత్మహత్య

గుంటూరు, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి) : స్థానిక నల్లపాడు పోలీస్‌స్టేషన్ పరిధిలోని రెడ్డిపాలెంకు చెందిన నన్నెపోగు ఎలీషా అనే యువకుడు మద్యానికి బానిసై ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పిడుగురాళ్ల పరిధిలోని జానపాడు గ్రామానికి చెందిన నన్నెపోగు రాహేలు, నాగయ్య దంపతులకు ఒక కుమార్తె, ఇరువురు కుమారులు ఉన్నారు. కొద్ది సంవత్సరాలుగా వారు రెడ్డిపాలెంలో ఉంటున్నారు. రాహేలు అపార్టుమెంట్‌లో వాచ్‌మెన్‌గా ఉంటుండగా ఆమె భర్త నాగయ్య లారీడ్రైవర్‌గా పనిచేస్తుంటాడు. చిన్న కుమారుడు ఎలీషాకు వివాహం జరిగింది. ఎలీషా, ఆయన భార్య భార్గవి ఇరువురూ రెడ్డిపాలెంలో రాహేలు ఉంటున్న అపార్టుమెంట్ పక్కనే ఇల్లు అద్దెకు తీసుకొని ఉంటున్నారు. ఎలీషా సమీపంలోని స్కూల్ హాస్టల్లో దోబీగా పనిచేస్తుంటాడు. ఎలీషా మద్యానికి బానిస అయ్యాడు. ఇలా ఉంటే రాహేలు, చిన్న నాగయ్య దంపతులు పది రోజుల క్రితం వారి ఊరెళ్ళారు. కాగా గురువారం మధ్యాహ్నం ఎలీషా మద్యం సేవించి వచ్చాడు. భార్గవి ప్రస్తుతం ఎనిమిదో నెల గర్భవతి. ఎలీషా భార్య భార్గవి సమీపంలోని పెద్దమ్మ ఇంటికి వెళ్ళింది. ఆ సమయంలో ఎలీషా ఒక్కడే ఇంటిలో ఉన్నాడు. సాయంత్రం ఇంటికి వచ్చి చూడగా ఎలీషా ఇంటిలో ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొని ఉన్నాడు. మృతుడి తల్లి రాహేలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు.



ఊరకుంట వద్ద సంచరిస్తున్న మొసలి

మరలా మొసలి ప్రత్యక్షం

దుర్గి, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): దుర్గి శివారులోని ఊరకుంటలో ఇటీవల కాలంలో భారీ మొసలి ప్రత్యక్షమైన సంగతి తెలిసిందే. ఆ మొసలిని పట్టుకునేందుకు అధికారులు బోన్ కూడా ఏర్పాటు చేశారు. అయితే ఆ మొసలిని పట్టుకునేందుకు అధికారులు ప్రయత్నం చేయలేదు. దీంతో గురువారం ఊరకుంట వద్ద మొసలి మరోసారి ప్రత్యక్షమైంది. మొసలిని పట్టుకొని వేరే ప్రాంతానికి తరలించాలని గ్రామస్తులు అధికారులను వేడుకుంటున్నారు.

తుమ్మలపాలెం సర్పంచ్‌కు అరుదైన గౌరవం

- ఢిల్లీలో జరిగే స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొనే అవకాశం



చల్లా నాగమల్లేశ్వరి

ప్రత్తిపాడు, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): తుమ్మలపాలెం సర్పంచ్ చల్లా నాగమల్లేశ్వరికి అరుదైన గౌరవం దక్కింది. ఢిల్లీలో జరిగే స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొనే అవకాశం దక్కింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం నుంచి ఆహ్వానం లభించడంతో ఆమె ఢిల్లీకి పయనమయ్యారు. స్వచ్ఛ గ్రామం, స్వచ్ఛ పంచాయతీలో ఈ గ్రామం ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ గ్రామంలో ఉన్న చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం, రాష్ట్రంలోనే ఆదర్శప్రాయంగా నిలిచింది. ప్రస్తుతం జిల్లాలో ట్రైనింగ్ సెంటర్‌గా కూడా ఉంది. ఈ క్రమంలో ఢీల్లో జరిగే స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొనేందుకు రాష్ట్రం నుంచి ఇద్దరు సర్పంచ్‌లకు ఈ అవకాశం దక్కగా వారిలో తుమ్మలపాలెం సర్పంచ్ చల్లా నాగమల్లేశ్వరి ఒకరు కావడం విశేషం.

నాలుగో రోజుకు చేరిన బీఎస్ఎన్ఎల్ ఉద్యోగి నిరసన

తెనాలి అర్బన్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి) : బీఎస్ఎన్ఎల్ ఉద్యోగి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా బీఎస్ఎన్ఎల్ ఉద్యోగి పద్మావతి చేపట్టిన నిరసన దీక్ష గురువారం నాలుగో రోజుకు చేరింది. కస్టమర్ సర్వీస్ సెంటర్ ప్రైవేటీకరణను రద్దు చేయాలని కోరుతూ నిరసన దీక్ష చేపట్టిన విషయం తెలిసిందే. అధికారులు దిగి వచ్చే వరకు పోరాటం ఆగదన్నారు.

వైసీపీ నేత అంబటి మురళిపై కేసు నమోదు

పొన్నూరుటౌన్, ఆగస్టు14 (ఆంధ్రజ్యోతి): వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి అంబటి మురళీకృష్ణపై పొన్నూరు రూరల్ పోలీసులు గురువారం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. రూరల్ ఎస్ఐ గండు కిరణ్ కథనం ప్రకారం మండల పరిధిలోని ఆలూరు గ్రామానికి చెందిన పౌలు రాజు అనే యువకుడికి ఆయన భార్యకు మనస్పర్థలు ఏర్పడగా పౌలు రాజు భార్య ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేసింది. అయితే ఈ వివాదం నేపథ్యంలో వైసీపీ నాయకుడు అంబటి మురళీకృష్ణ కల్పించుకొని పౌలు రాజుపై అసత్యాలు ఉద్దేశపూర్వకంగా ప్రచారం చేయడమే కాకుండా తన పరువుకు భంగం కలిగించాడని ఆరోపిస్తూ ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పౌలు రాజు ఫిర్యాదు మేరకు అంబటి మురళీకృష్ణపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్ఐ తెలిపారు.

కరువు రహిత రాష్ట్రంగా చేయడమే లక్ష్యం

కలెక్టర్లకు సూచించిన సీఎం చంద్రబాబు



సమావేశానికి హాజరైన కలెక్టర్ జె.వెంకటమురళి, వివిధ శాఖల అధికారులు

బాపట్ల, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి) : కరువు రహిత రాష్ట్రంగా చేయడమే లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కలెక్టర్లకు తెలిపారు. జలవనరులు, నీటిపారుదల అంశాలపై అన్నిజిల్లాల కలెక్టర్లు, సాగునీటి సంఘాల నాయకులతో అమరావతి నుంచి ముఖ్యమంత్రి గురువారం వీక్షణ సమావేశం నిర్వహించారు. బాపట్ల జిల్లా నుంచి కలెక్టర్ జె.వెంకటమురళి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ భూగర్భజలాలను పెంచటానికి అధికారులు, సాగునీటి సంఘాల నాయకులు సంయుక్తంగా కృషి చేయాలని చెప్పారు. సాగు, తాగునీటి చెరువులు, కాల్వలన్నిటిని నీటితో నింపాలన్నారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న చెరువులు, కాల్వల మరమ్మతు పనుల్లో ఆంధ్రప్రదేశ్ ప్రథమస్థానంలో నిలిచిందన్నారు. జలవనరులను కాపాడుకోవటంలో సాగునీటి సంఘాల నాయకులు భాగస్వాములు కావాలన్నారు. పూడికతీత పనులు పూర్తిగా చేయాలని ఆయుకట్టు చివరి భూములకు నీరు అందించటం లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు.

● భారీ వర్షాలతో చెరువులు, పంటకాల్వలు దెబ్బతినకుండా పర్యవేక్షించాల్సిన బాధ్యత సంఘాల నాయకులపై ఉందని కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. అనంతరం జలవనరుల శాఖాధికారులు, సాగునీటి సంఘాల నాయకులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. జిల్లాలోని చెరువులు, కాల్వల మరమ్మతుపనులు అన్నిటిని సంఘాల నాయకులు పరిశీలించాలన్నారు. వర్షాల సమయంలో పొంగిపొర్లకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలన్నారు. సమావేశంలో ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్ జి.గంగాధర్‌గౌడ్, జలవనరులశాఖ ఎస్ఈ అబూ సలీమ్, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వర్షాలపై మంత్రి పార్థసారథి వాకబు

బాపట్ల జిల్లాలో కురిసిన భారీవర్షంపై రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి ఫోన్‌లో కలెక్టర్ జె.వెంకటమురళిని వాకబ్ చేశారు. వర్షాలతో నష్టపోయిన రైతులకు తక్షణమే సహాయం చేయాలని ఆదేశించారు. రానున్న రెండురోజుల వర్షాలపై జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎగువ నుంచి వచ్చే వరదనీరు వల్ల లంకగ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు.



అగస్త్యా లాంచి

అందుబాటులోకి అగస్త్య లాంచీ సర్వీసులు

విజయపురిసౌత్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): గత మూడు నెలలుగా నాగార్జున కొండకు నిలిచిపోయిన ఎంఎల్ అగస్త్య లాంచీ సర్వీసులు గురువారం నుంచి అందుబాటులోకి వచ్చాయి. గత ఆదివారం పర్యాటక శాఖ జీఎం చందన నాంచారయ్య విజయపురిసౌత్‌లోని లాంచీ స్టేషన్‌లో అగస్త్య లాంచీ మరమ్మతు పనులు ప్రారంభించారు. లాంచీ మరమ్మతులు పనులు పూర్తి కావడంతో టూరిజం అధికారులు గురువారం నాగార్జున కొండకు అగస్త్య లాంచీని ట్రయిల్ రన్ నిర్వహించారు. ట్రయల్ రన్ విజయవంతం కావడంతో నాగార్జున కొండతోపాటు శ్రీశైలానికి అగస్త్య లాంచీని తిప్పేందుకు అధికారులు సన్నద్ధమయ్యారు. ఈ కార్యక్రమంలో లాంచీ యూనిట్ మేనేజర్ వినయ్‌తుల్లా, పులుసు వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పులివెందులలో ప్రజాస్వామ్యం గెలిచింది

- కొమ్మాలపాటి శ్రీధర్



నరసరావుపేట టౌన్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి) : పులివెందులలో 30 సంవత్సరాల తర్వాత ప్రజాస్వామ్యం గెలిచిందని టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వైఎస్ కుటుంబం అరాచకాలు, హింసకి కడప జిల్లా ప్రజలు చరమగీతం పాడారని, భవిష్యత్తులో ప్రజాస్వామ్యబద్ధంగా ఏ ఎన్నిక జరిగినా తెలుగుదేశం పార్టీదే విజయమని పులివెందుల ఓటర్లు నిరూపించారన్నారు. ఎన్నో ఏళ్ళుగా కనీసం నామినేషన్ కూడా వేయనీయకుండా అప్రజాస్వామికంగా గెలుపొందుతూ వచ్చారని, నేడు ప్రజాస్వామ్యబద్ధంగా జరిగిన ఎన్నికలో పులివెందుల జడ్పీటీసీ స్థానాన్ని టీడీపీ కైవసం చేసుకోవడమే కాకుండా వైసీపీ డిపాజిట్ గల్లంతయిందని అన్నారు. ఒంటిమిట్టలో టీడీపీని భారీ మెజారిటీతో గెలిపించమే కాకుండా ప్రజాస్వామ్యబద్ధంగా జరిగే ఏ ఎన్నిక ఫలితమైన ఇలానే ఉంటుందని కడప ప్రజలు నిరూపించారని అన్నారు.

సత్తెనపల్లి, పిడుగురాళ్ల, నడికుడిలో రైళ్ల స్టాపేజీల పునరుద్ధరణ

గుంటూరు, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): పల్నాడు జిల్లాలోని సత్తెనపల్లి, పిడుగురాళ్ల, నడికుడితో పాటు గుంటూరు రైల్వే డివిజన్ పరిధిలోని మిర్యాలగూడ, నల్గొండలో కొన్ని రైళ్లకు తొలగించిన స్టాపేజ్‌లను రైల్వే శాఖ పునరుద్ధరించింది. నంబరు. 12603 చెన్నై సెంట్రల్ - హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్‌కి ఈ నెల 15వ తేదీ నుంచి సత్తెనపల్లి, పిడుగురాళ్ల, నడికుడి, మిర్యాలగూడ, నల్గొండలో స్టాపేజ్‌లను పునరుద్ధరించారు. నంబరు. 12733 తిరుపతి - లింగంపల్లి నారాయణాద్రి ఎక్స్‌ప్రెస్‌కి పిడుగురాళ్ల, నడికుడి, మిర్యాలగూడలో, నంబరు. 17015 భువనేశ్వర్ - సికింద్రాబాద్ విశాఖ ఎక్స్‌ప్రెస్‌కి సత్తెనపల్లి, పిడుగురాళ్ల, నడికుడి, మిర్యాలగూడ, నల్గొండలో నిలుపుదల పునరుద్ధరించారు. నంబరు. 17212 యశ్వంత్‌పూర్ - మచిలీపట్నం కొండవీడు ఎక్స్‌ప్రెస్‌కి కంభం, నంబరు. 17256 లింగంపల్లి - నరసపూర్‌కు మంగళగిరి, నంబరు. 17625 కాచీగూడ - రేపల్లె ఎక్స్‌ప్రెస్‌కి వేజండ్ల, నంబరు. 17255 నరసపూర్ - లింగంపల్లికి నల్గొండ, నంబరు. 17643 చెంగల్‌పట్టు - కాకినాడ రైలుకు మంగళగిరి, న్యూగుంటూరు, నంబరు. 17216 ధర్మవరం - విజయవాడ ఎక్స్‌ప్రెస్‌కి మార్కాపురం రోడ్డులో స్టాపులను పునరుద్ధరించారు. ఈ నెల 18వ తేదీ నుంచి నంబరు. 17232 నాగర్‌సోల్ - నరసపూర్ ఎక్స్‌ప్రెస్‌కి సత్తెనపల్లి, పిడుగురాళ్ల, నడికుడి, మిర్యాలగూడ, నల్గొండలో నిలుపుదల సౌకర్యాన్ని తిరిగి అమలులోకి తీసుకొచ్చినట్లు డీఆర్ఎం సుధేష్ణ సేన్ ఒక ప్రకటనలో తెలిపారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.20 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	123, 132, 142
చికెన్ విత్ స్కిన్(కిలో)	230.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	240.00

నేటి నుంచి శ్రీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు


బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయం

రాజుపాలెం, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): రాజుపాలెంలో ఉన్న పద్మావతీ గోదా సమేత శ్రీవేంకటేశ్వరస్వామి 13వ వార్షిక బ్రహ్మోత్సవాలు నేటినుంచి అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు బాలాజీ టెంపుల్ ట్రస్ట్ చైర్మన్ పొత్తూరి వేంకటరమసుబ్బారావు దంపతులు ఏర్పాట్లుచేశారు. బ్రహ్మోత్సవాలు 15నుండి 19వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజు పౌరాణికనాటకాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

అడుగంటిన పారిశుధ్య చర్యలు

అచ్చంపేట, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): అచ్చంపేటలోని ముస్లింకాలనీలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, దాని పరిసరాల్లో పారిశుధ్య చర్యలు అడుగంటాయి. బుధవారం కురిసిన భారీ వర్షాలకు ఎగువ నుంచి కొట్టుకువచ్చిన చెత్త పాఠశాల సమీపంలో నిలిచిపోయింది. ఎగువ నుంచి వచ్చిన వరదనీరు పోయే మార్గం లేక పాఠశాల సమీపంలో నిలిచి పోయింది. దీని పక్కనే ఎరువు దిబ్బందులు ఉండటంతో ఈ ప్రాంతమంతా దుర్గంధభరితంగా మారింది. పాఠశాలకు రెండు వైపులా మురుగునీరు చేరింది. తక్షణమే పారిశుధ్య చర్యలు చేపట్టకపోతే అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉంది.

నీటిని పొదుపుగా వాడండి...

పిడుగురాళ్ల, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం కురుస్తున్న వర్షపు నీటిని పొదుపు చేయడం చాలా ముఖ్యమని గురువారం వీడియో కాన్ఫరెన్స్‌లో సాగునీటి శాఖ అధికారులు, నీటి సంఘాల అధ్యక్షులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. నీటి ఆవశ్యకతను రైతులకు తెలిపేలా అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో డీఈఈ ఆదినారాయణ, ఏఈ సిహెచ్ రాంబాబు, డీసీ కమిటీ చైర్మన్ గండికోట వెంకటేశ్వర్లు, సాగునీటి సంఘాల అధ్యక్షులు బండ్ల శ్రీనివాసరావు, పొందుగల పకీరయ్య, నందిపాటి శ్రీనివాసరెడ్డి, దగ్గుల మంగమ్మ, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● పెదకూరపాడు: నీటి వృథాని అరికట్టాలని సీఎం చంద్రబాబు అన్నారు. పెదకూరపాడులోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ నీలి ధనలక్ష్మి, ఎంపీడీవో సోమయాజులు, ఇరిగేషన్ శాఖ ఏఈ చిరంజీరెడ్డి, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ వడ్లమూడి అప్పారావు, సాగునీటి సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు పాల్గొన్నారు.

● పిడుగురాళ్ల: స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ కొత్త వెంకట సుబ్బారావు కుటుంబంలో జరిగిన శుభకార్యానికి ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, టీటీడీ బోర్డు సభ్యుడు జంగా కృష్ణమూర్తి హాజరయ్యారు.

నేటితో ముగియనున్న ఫసల్ బీమా ప్రీమియం గడువు

రాజుపాలెం, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఫసల్‌బీమా పేరుతో రైతుకు బీమా కల్పిస్తుంది. సాగుచేసిన పంటకు నష్టం వాటిల్లితే రైతుకు బీమా వర్తించేలా పథకాన్ని రూపొందించారు. ఇందులో రైతు సొంతంగా ప్రీమియం చెల్లించి నమోదు చేసుకోవాలి. బ్యాంకులో పంట రుణం తీసుకునే సమయంలో బీమా చేయించుకోవచ్చు. జాతీయ పంటల బీమా పోర్టల్‌లో నేరుగా లేదా మీ సేవా కేంద్రానికి వెళ్లి ప్రీమియం చెల్లించి నమోదు చేసుకోవడానికి అవకాశం ఉంది. ప్రతి రైతు ప్రీమియం చెల్లించాలని ఏవో వెంకటనరసయ్య పిలుపునిచ్చారు.

జగన్‌ను కలసిన చిట్టా

సత్తెనపల్లి, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తాడేపల్లిలోని ఆయన కార్యాలయంలో గురువారం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చిట్టా విజయ భాస్కర్‌రెడ్డి కలిశారు. నియోజకవర్గంలో పార్టీ పరిస్థితిపై ఆయన జగన్‌తో చర్చించినట్టు సమాచారం.

నరసింగపాడులో చోరీ

నగరికల్లు, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): మండలంలోని నరసింగపాడులో మునగాల రమణారెడ్డి ఇంట్లో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. ఇంట్లో ఉన్న బంగారు ఆభరణాలు, నగదు అపహరించుకుపోయారు. బాధితుని ఫిర్యాదు మేరకు నకరికల్లు ఎస్సై సురేష్ సిబ్బందితో వెళ్లి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

తహసీల్దార్, సర్వేయర్ ఉత్తమ పురస్కారాలకు ఎంపిక

అమరావతి, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా తహసీల్దార్ డానియేలు, మండల సర్వేయర్ భాగ్యలక్ష్మి ఉత్తమ పురస్కారాలకు ఎంపికయ్యారు. శుక్రవారం నరసరావుపేటలో కలెక్టర్ నుంచి వీటిని అందుకోనున్నారు.


బాధితురాలికి నగదు, నిత్యావసరాలు అందిస్తున్న సత్యనారాయణ

అగ్నిప్రమాద బాధితురాలికి ఆర్థిక సాయం

సత్తెనపల్లి రూరల్, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): మండలంలోని పాకాలపాడు ఎస్సీకాలనీకి చెందిన బయ్యవరపు మౌనిక పూరిపాక బుధవారం దగ్ధమైంది. పిల్లలను తీసుకొని బంధువుల ఇంటికి వెళ్ళింది. ఆ సమయంలో ఇంట్లో గ్యాస్ లీకై పూరిపాక, ఇంట్లోని సామానులు దగ్ధమయ్యాయి. పాకాలపాడు పీఏసీఎస్ చైర్మన్ కొనికేనేని సత్యనారాయణ బాధితురాలు మౌనికకు రూ.5వేల నగదు, నిత్యావసరాలు, కూరగాయలను గురువారం అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు షేక్ నన్నె సాహెబ్, వీఆర్వో నాగేశ్వరరావు, వీరయ్య ఉన్నారు.


వేమవరంలో మర్రిచెట్టు సెంటర్‌లో శిథిలావస్థకు చేరిన మహనీయుల విగ్రహాలు

స్వాతంత్ర్య సమరయోధులకు నివాళి ఇంతేనా..?

మాచవరం, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్యసమరయోధుల విగ్రహాలు శిథిలావస్థకు చేరాయి. వేమవరంలోని మర్రిచెట్టుసెంటర్‌లో గాంధీజీ, సుభాష్‌చంద్రబోస్, సర్దార్‌వల్లభ్‌బాయ్ పటేల్ విగ్రహాలను 1972లో ఏర్పాటుచేశారు. ప్రస్తుతం ఆ విగ్రహాలు శిథిలావస్థకు చేరి విరిగిపడిపోయాయి. స్వాతంత్ర్యదినోత్సవం నాడైనా ఆ విగ్రహాలను పట్టించుకున్నవారు లేరు.

రాంప్రసాద్ నియామకంపై హర్షం

గురజాలటౌన్, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్‌గా గుంటూరుకు చెందిన బుచ్చి రాంప్రసాద్ నియామకం పట్ల గురువారం గురజాల బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య నేతలు హర్షం వ్యక్తం చేశారు. బ్రాహ్మణ సమాజ పురోభివృద్ధికి అవసరమైన పథకాలను ప్రవేశపెట్టాలని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు.

నీటిలో నానుతున్న పంటలు


అమరావతి: పెదమద్దూరు వద్ద 5 అడుగులకు తగ్గిన నీటి ప్రవాహం


పెదకూరపాడు: బుచ్చయ్యపాలెంలో ఆర్‌అండ్‌బీ రోడ్డుకు గండి పడిన దృశ్యం

అమరావతి, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): ఎగువ ప్రాంతం నుండి వస్తున్న వరద నీరు కొంతమేర తగ్గుముఖం పట్టినా ఇంకా పత్తిమొక్కలు వరదనీటిలో నానుతున్నాయి. నరుకుళ్లపాడు, ఎండ్రాయి వాగుల వెంబడి వరదనీరు భారీగానే ప్రవహిస్తుంది. వరద ప్రభావంతో నరుకుళ్లపాడు వద్ద అమరావతి-గుంటూరు రహదారి పక్కన మట్టి కోతబడింది. వరదనీటిలో ఉన్న మొక్కలు వడబడుతున్నాయి. పెదమద్దూరు వద్ద నీటి ప్రవాహం ఇంకా 5 అడుగుల ఎత్తులో చప్టా పైగుండా ప్రవహిస్తుంది. విజయవాడ నుండి అమరావతి వచ్చే బస్సులు పెదమద్దూరు వద్దనే వెనక్కి తిరిగి పోవాల్సి వస్తుంది. అమరావతి వద్ద సుమారు 5అడుగుల ఎత్తులో నీటి ప్రవాహం పెరగడంతో అమరావతి నుండి కృష్ణాజిల్లా వరకు కృష్ణనది సంద్రాన్ని తలపిస్తోంది. లంక భూములలో సుమారు 400 గొర్రెలు వరదలో చిక్కుకోవడంతో తహసీల్దార్ డానియేలు, సిఐ అచ్చియ్య, ఎస్ఐ రాజశేఖర్, ఎం రాజా పడవల ద్వారా అమరావతి వైపు తరలిస్తున్నారు.

పాడైన పంట పొలాలు

మాచవరం, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): మండలంలోని గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు, వంకల వెంబడి ఉన్న పంటపొలాలు కోతకు గురయ్యాయి. వేమవరం రాళ్ళబండి వాగు వెంబడి ఇటీవల వేసిన వరినాట్లు కొట్టుకుపోయాయి. పల్లపు పంటభూముల్లో నీరు నిల్వ ఉండి పత్తిపొలాలు ఎర్రబారిపోతున్నాయి.

పంటలను కాపాడుకునే పనిలో రైతులు

పిడుగురాళ్ల, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): అధికవర్షంతో నియోజకవర్గంలో పత్తి, వరి పంటలు కొన్నిచోట్ల పూర్తిగా మునిగిపోగా మరికొన్నిచోట్ల మోస్తరుగా నీరునిలిచింది. పిడుగురాళ్ల మండలంలోని పందిటివారిపాలెం, కోనంకి, జూలకల్లు, దాచేపల్లి మండలంలోని భట్రుపాలెం, గురజాల మండలంలోని పులిపాడు మరికొన్ని గ్రామాలలో పత్తి పంటలో 2 అడుగులమేర నీరు నిలిచింది. రైతులు ఆ నీటిని బయటకు పంపేపనిలో ఉన్నారు.

● దాచేపల్లి, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): నాలుగు రోజులుగా కురుస్తున్న వానలతో పత్తి పంట ఎర్రబారింది. పత్తిపంట విత్తనాలను నాటి 20 రోజులు కావటంతో వర్షాలకు పంటలు దెబ్బతిన్నాయి.

● రాజుపాలెం, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షానికి లోతట్టు ప్రాంతాలు నీటితో మునిగిపోయాయి. అనుపాలెం సమీపంలో రైల్వే అండర్‌పాస్ మునిగిపోయింది.

పొలాల్లో నిలిచిన వరద నీరు

పెదకూరపాడు, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): మండలంలోని లింగంగుంట్ల, పొడపాడు, జలాలపురం, బలుసుపాడు, కంభంపాడు గ్రామాల్లో వర్షపు నీరు నిలిచిపోయింది. మండలంలోని 75 తాళ్ళూరు నుంచి కంభంపాడు వెళ్ళే ఆర్‌అండ్‌బీ రోడ్డులో లోలెవల్ చప్టాపై వర్షపు నీరు ప్రవహిస్తుండటంతో వాహనాల రాకపోకలు నిలిచి పోయాయి. కొండవీటివాగు పరిసర ప్రాంతాల పొలాలు నీటితోనిండాయి. పెదకూరపాడు- బుచ్చయ్యపాలెం ఆర్‌అండ్‌బీ రోడ్డుకు గండి పడింది.

● బెల్లంకొండ, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): భారీ వర్షాలకు దెబ్బతిన్న మండలంలోని నాగిరెడ్డిపాలెంలో పంటపొలాలను ఏవో అమలకుమారి పరిశీలించారు. భారీ వర్షాలకు నాగమ్మ చెరువు కట్ట తెగిపోవటంతో వర్షపు నీరు, చెరువులో నీరు పంటపొలాల్లో నిలబడ్డాయి.


రాజుపాలెం: అనుపాలెం వద్ద రైల్వే అండర్ పాస్‌లో నిలిచిన వర్షపు నీరు

పులివెందులలో ప్రజాస్వామ్యం గెలిచింది


రెంటచింతల: బాణసంచా కాలుస్తున్న టీడీపీ నేతలు

రెంటచింతల, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): ఇప్పటిదాకా పులివెందులలో ఉన్న రాజ్యాంగానికి భిన్నంగా డాక్టర్ అంబేద్కర్ రాజ్యాంగం అమలై కూటమి అభ్యర్థులు గెలిచారని టీడీపీ నేతలు అన్నారు. గురువారం రెంటచింతల టీడీపీ కార్యాలయం వద్ద పులివెందుల, ఒంటిమిట్టలో జడ్పీటీసీ కూటమి అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలవడంతో టీడీపీ శ్రేణులు బాణసంచా కాల్చి సంబరాలు చేశారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు అబ్బిరెడ్డి, శ్రీనివాసరావు, సుమంత్ రెడ్డి, రామకృష్ణ, శౌరెడ్డి, రాయపరెడ్డి, నాళం పెద బాబు,ఎస్.బాలయ్య, ప్రభురాజ్, తుమ్మా జోజిరెడ్డి, సైదులు యాదవ్, రాజ్‌కుమార్,శివయ్య, మంచికల్లు శివ పాల్గొన్నారు.

చంద్రబాబు పరిపాలనా దక్షతే కారణం

పెదకూరపాడు, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): పులివెందుల జడ్పీటీసీ ఎన్నికల్లో టీడీపీ విజయం ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనా దక్షతకు నిదర్శనమని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. గుంటూరులోని పెదకూరపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం ప్రవీణ్ మాట్లాడుతూ రౌడీయిజంతో అరాచకాలను సృష్టించి ఎన్నికల్లో గెలవాలని చూస్తే ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పారన్నారు. 30 సంవత్సరాల తరువాత పులివెందుల ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారన్నారు. రానున్న రోజుల్లో పులివెందుల వైసీపీ ఎమ్మెల్యే స్థానం కూడా కూటమి ప్రభుత్వం కైవసం చేసుకుంటుందన్నారు.

● మాచర్లటౌన్, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): అరాచకాలు, రిగ్గింగ్‌లతో ఇప్పటి వరకు గెలుస్తూ వచ్చిన వైఎస్ అడ్డాలో మొదటిసారి ప్రజాస్వామ్యం గెలిచిందని మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్, టీడీపీ సీనియర్ నేత యాగంటి మల్లికార్జునరావు అన్నారు. పులివెందుల, ఒంటిమిట్ట స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ నేతలు విజయకేతనంపై హర్షం వ్యక్తం చేశారు. గురువారం పట్టణంలోని తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. పులివెందులలో మొదటిసారి ప్రజాస్వామ్యం గెలిచిందన్నారు.

● కారంపూడి, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): పులివెందులలో టీడీపీ జడ్పీటీసీ స్థానం రికార్డు ఓట్లతో విజయం సాధించడం ద్వారా ప్రజాస్వామ్యం గెలిచినట్లయిందని టీడీపీ మండల అధ్యక్షుడు గోళ్ల సురేష్ యాదవ్ అన్నారు. గురువారం ఆయన కారంపూడిలో మాట్లాడుతూ 30 ఏళ్ల తరువాత పులివెందులలో ప్రజలు స్వేచ్ఛాయుతంగా ఓటుహక్కు వినియోగించుకున్నారన్నారు.

● కారంపూడి, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించడంతో గురువారం కారంపూడిలో టీడీపీ నేతలు సంబరాలు జరిపారు. చరిత్ర తిరగరాసిన ఎమ్మెల్యే బీటెక్ రవికి నేతలు అభినందనలు తెలిపారు. ఉప ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకున్నారని చెప్పారు. భారీ ఎత్తున బాణాసంచాలు కాల్చారు. కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో టీడీపీ వాణిజ్య విభాగం జిల్లా కార్యదర్శి పంగులూరి పుల్లయ్య, పట్టణ అధ్యక్షుడు బొమ్మిన శేషగిరిరావు, సొసైటీ అధ్యక్షుడు నాగవరపు రామారావు, మండల అధ్యక్షుడు గోళ్ల సురేష్ యాదవ్, ఉన్నం లక్ష్మీనారాయణ, కోదాటి బాలయ్య, తండా మస్తాన్‌జాని, కటికల బాలకృష్ణ, పలిశెట్టి కొండలు, నరమాలపాటి సత్యం, జక్కా నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

కోళ్ళూరు ప్రసన్నాంజనేయ స్వామి
ఆలయ కమిటీ చైర్మన్‌గా జగన్

బెల్లంకొండ, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): మండలంలోని క్రాస్ రోడ్డు వద్దనున్న కోళ్ళూరు ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థాన కమిటీ చైర్మన్‌గా ఆసుల జగన్‌ను నియమించినట్టు దేవదాయశాఖ కమిషనర్ కే రామచంద్రరావు నుంచి గురువారం ఉత్తర్వులు అందాయి. 9మంది డైరెక్టర్లను నియమించారు. తనకు పదవి రావటానికి కృషిచేసిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్‌కు జగన్ కృతజ్ఞతలు తెలిపారు.

బ్యూటీపార్లర్ మేనేజ్‌మెంట్ కోర్సులో శిక్షణ

నకరికల్లు, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి):గ్రామీణ మహిళలకు బ్యూటీ పార్లర్ మేనేజ్‌మెంట్ కోర్సులో ఉచిత శిక్షణ ఇస్తున్నట్టు గుంటూరు యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ డైరెక్టర్ టీ సందీప్‌బాబు తెలిపారు. 35 రోజుల శిక్షణా కాలంలో ఉచిత హాస్టల్, భోజన సదుపాయం కల్పిస్తామన్నారు. 19 నుంచి 45 సంవత్సరాల వయస్సుగల మహిళలు అరుహలన్నారు. వివరాలకు 9700687696, 8125397953లో సంప్రదించాలన్నారు.

ఇంటింటికి వైద్య ఆరోగ్య సిబ్బంది

క్రోసూరు, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): మండలంలోని దొడ్లేరులో అంటువ్యాధులు వ్యాపించకుండా వైద్యఆరోగ్య సిబ్బంది గురువారం ఇంటింటికి తిరిగి సూచనలిచ్చారు. భారీవర్షాలకు దొడ్లేరులో గృహాల్లోకి నీరుచేరింది. ఈ క్రమంలో వ్యాధులు వ్యాపించకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శ్యామ్‌సన్, భూలక్ష్మి, ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలి

పెదకూరపాడు: స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయజెండాను ఎగురవేయాలని జన చైతన్యసమితి కార్యదర్శి తుళ్ళూరి సాంబశివరావు కోరారు.

వైసీపీకి అంతిమయాత్ర తప్పదు

మాచర్ల రూరల్, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): వైసీపీకి అంతిమయాత్ర తప్పదని కాంగ్రెస్ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం పట్టణ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. జగన్‌మోహన్‌రెడ్డి పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉపఎన్నికల గురించి ఉపయోగించిన భాష దివాలాకోరుగా ఉందన్నారు.

నాగార్జునకొండ సీఏ వెంకటయ్య బదిలీ

విజయపురిసౌత్, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): పురావస్తు శాఖ నాగార్జునకొండ కన్జర్వేషన్ అసిస్టెంట్ వెంకటయ్య హైదరాబాద్ సర్కిల్‌కు బదిలీ అయ్యారు. వెంకటయ్యకు గురువారం ఢిల్లీ కేంద్ర పురావస్తుశాఖ కార్యాలయం నుంచి బదిలీ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

భూకబ్జాలపై తహసీల్దార్‌కు వినతి

గురజాలటౌన్, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): గత వైసీపీ పాలనలో మండలానికి చెందిన కొందరు వైసీపీ నేతలు రెవెన్యూ సిబ్బందిని బెదిరించి భూకబ్జాలకు పాల్పడ్డారని, వారిపై చర్యలు తీసుకోవాలని మండలంలోని పులిపాడు గ్రామానికి చెందిన కావూరి శ్రీనివాసరావు గురువారం తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందించారు. మండలంలోని గొట్టిముక్కల, దైద, పులిపాడు, గంగవరం గ్రామాల్లో ప్రభుత్వ భూమిని కబ్జా చేసి ఆన్‌లైన్‌లో పేర్లు ఎక్కించుకొని బ్యాంకుల్లో రుణాలు పొందారన్నారు.

హర్‌ఘర్ తిరంగా ర్యాలీ

కారంపూడి, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): కారంపూడిలో 300 అడుగుల పొడవైన జాతీయజెండాతో పెద్దఎత్తున హర్‌ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ వెంకటేశ్వర్లునాయక్ 1500మంది విద్యార్థులతో గురువారం రెవెన్యూ కార్యాలయం నుంచి నాగులేరుబ్రిడ్జి వరకు ర్యాలీ జరిపారు. తహసీల్దార్ మాట్లాడుతూ దేశభక్తి, ఐక్యత స్ఫూర్తిని బలోపేతం చేసేందుకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీవో గంటా శ్రీనివాసరెడ్డి, సీఐ శ్రీనివాసరావు, ఎస్ఐ వాసు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య, బొల్నేడి శ్రీనివాసరావు, టీడీపీ మండల అధ్యక్షుడు గోళ్ల సురేష్ యాదవ్, లక్ష్మీనారాయణ, రాము, శేషగిరి, బాలకృష్ణ, మస్తాన్‌జానీ, మోదిన్ షా, జనసేన నియోజకవర్గ కన్వీనర్ రామాంజినేయులు, బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి హనుమంతురావు, నాగులనాయక్, నరసింహారావు, నాగలక్ష్మిరెడ్డి, కోటేశ్వరరావు, చినరత్తయ్య, నాగేశ్వరరావు, కృష్ణబాబు తదితరులు పాల్గొన్నారు.

● రెంటచింతల: స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా గిరిజన సంక్షేమ గురుకుల విద్యార్థులు గురువారం పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్.మోహన్, అమరనాగేశ్వరరావు, ఎన్.శ్రీనివాసరావు, వేణుగోపాలస్వామి, సైదులు యాదవ్, బీజేపీ మండల అధ్యక్షుడు నాగిరెడ్డి, గోపి, రాజేశ్వరరావు పాల్గొన్నారు.

చెన్నకేశవస్వామి ట్రస్ట్ బోర్డు చైర్మన్‌గా లక్ష్మీనారాయణ యాదవ్


లక్ష్మీనారాయణ యాదవ్

కారంపూడి, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని భూదేవి సమేత చెన్నకేశవస్వామి దేవస్థానం ట్రస్ట్‌బోర్డు చైర్మన్‌గా బలిగొడుగుల లక్ష్మీనారాయణ యాదవ్ నియమితులయ్యారు. సభ్యులుగా సాగి వెంకటేశ్వర్లు, వడ్డుల మల్లికార్జునరావు, పలిశెట్టి శ్రీనివాసరావు, అత్తులూరి వెంకటనారాయణ, సాగినబోయిన పద్మ, కొండ విష్ణుదేవి, వాలే మమత, కాలే స్వప్న, ఆలయ ప్రధాన అర్చకుడు కొమండూరు సత్యనారాయణచార్యులను నియమిస్తూ దేవదాయ శాఖ కమిషనర్ రామచంద్రమోహన్ గురువారం ఉత్తర్వులు జారీచేశారు. తమ నియామకానికి కృషిచేసిన ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డికికృతజ్ఞతలు తెలిపారు.

మున్సిపల్ వైస్ చైర్మన్ - 2 ఎన్నిక వాయిదా

మాచర్లటౌన్, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): మాచర్ల మున్సిపల్ వైస్ చైర్మన్-2 ఎన్నిక మరోమారు వాయిదాపడింది. ఈ ఎన్నిక ఈనెల 13వ తేదీన నిర్వహించాల్సి ఉండగా కౌన్సిలర్లు హాజరు కాకపోవడంతో అధికారులు గురువారానికి వాయిదావేశారు. గురువారం కూడా కౌన్సిలర్లు గైర్హాజరుకావడంతో మరోమారు ఎన్నిక వాయిదాపడింది. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం తరువాత ఎన్నిక జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ ధూళిపాళ్ల వేణుబాబు తెలిపారు.

16, 17 తేదీల్లో ఆయుర్వేద నేత్ర శిబిరం

మాచర్ల రూరల్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న ఎస్‌వీఆర్ డిగ్రీ కళాశాలలో ఈనెల 16, 17 తేదీల్లో ఆయుర్వేద నేత్ర వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు కృష్ణవేణి జూనియర్ కళాశాల, ఎస్‌వీఆర్ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్ యనమదల వెంకట్రామయ్య తెలిపారు. ఈ శిబిరం శ్రీధరియ ఆయుర్వేదిక్ ఐ క్లీనిక్, పంచకర్మ సెంటర్ ప్రైవేటు లిమిటెడ్ ఆధ్వర్యాన జరుగుతుందన్నారు. వివరాలకు సెల్: 7034020977, 7034020877లో సంప్రదించాలని సూచించారు.

మాకు ఉచిత బస్సు కావాలి.. మహిళల వేడుకోలు

రెంటచింతల, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): శుక్రవారం నుంచి ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయబోతున్నారు. మండలంలో రెంటచింతలకు తప్ప మిగతా 10 గ్రామాలకు బస్సు సౌకర్యం లేదు. తమ గ్రామాలకూ బస్సు సౌకర్యం కల్పించాలని మహిళలు కోరుతున్నారు.

కృష్ణానది తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

బెల్లంకొండ, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): మండలంలోని కృష్ణానది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండి సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్ళాలని తహసీల్దార్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని పరివాహక ప్రాంతాన్ని ఆయన పరిశీలించి మాట్లాడుతూ భారీవర్షాల వల్ల ప్రాజెక్టుల్లో నీటిమట్టం అధికంగా పెరుగుతుందని, ఎక్కువ శాతం నీటిని విడుదల చేస్తున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్ళకూడదన్నారు. ఇబ్బంది కలిగితే తహసీల్దార్ కార్యాలయానికి సమాచారం ఇవ్వాలన్నారు.

ఘనంగా అమరేశ్వరాలయం పవిత్రోత్సవాలు

అమరావతి, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): బా లచాముండికా సమేత అమరేశ్వరాలయంలో జరుగుతున్న పవిత్రోత్సవాలు రెండోరోజు ఘ నంగా నిర్వహించారు. ఉదయాన్నే మండప పూజ, దీక్షా హోమాలు, రుద్రహోమం, పవిత్రధారణ కార్యక్రమాలను అర్చకులు, వేదపండితులు నిర్వహించారు. సాయంత్రం పీసపాటి నాగేశ్వరశర్మ ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. దేవస్థాన సహాయ కమిషనర్ రేఖ పర్యవేక్షణలో కార్యక్రమాలు జరుగుతున్నాయి.

రౌడీ రాజకీయానికి ముగింపు

● ఎమ్మెల్యే బ్రహ్మనందరెడ్డి

మాచర్లటౌన్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): పులివెందులలో మూడు దశాబ్దాల రౌడీ రాజకీయానికి కూటమి ప్రభుత్వం చెక్ పెట్టిందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. 30 ఏళ్లుగా నిరంకుశత్వ ఏకగ్రీవాలకు స్వస్తి చెప్పి ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టేందుకు పులివెందుల, ఒంటిమిట్ట మండలాలకు జరిగిన జడ్పీటీసీ ఉప ఎన్నికల నిర్వహణకు ఎన్నికల కమిషన్‌కు కూటమి ప్రభుత్వం పూర్తిగా సహకరించిందన్నారు. అభ్యర్థులు స్వతంత్రంగా పోటీపడగా ప్రజలు స్వేచ్ఛగా ఓటుహక్కును వినియోగించుకున్నారన్నారు. జగన్‌రెడ్డి నియంతృత్వ పోకడలకు గతంలో జరిగిన స్థానిక సంస్థల నిరంకుశ ఏకగ్రీవాలే నిదర్శనం అని మండిపడ్డారు. పులివెందుల, ఒంటిమిట్టలో కూటమి బలపరిచిన అభ్యర్థులు ఘన విజయం సాధించారని, ఇది ప్రజా విజయం అని కొనియాడారు. జగన్‌పై పులివెందుల ప్రజలు ఏ స్థాయిలో అసంతృప్తితో ఉన్నారో ఈ ఎన్నికల్లో జరిగిన ఓటింగ్ సరళే నిదర్శనమన్నారు. ఇప్పటికైనా జగన్ బుద్ధి తెచ్చుకోవాలని హితవు పలికారు.

అవినీతికి పాల్పడితే సహించేది లేదు

● ఎంపీపీ సునీతా సాయిశంకర్


మాట్లాడుతున్న ఎంపీపీ సునీతాసాయిశంకర్

దుర్గి, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): అధికారులు అవినీతికి పాల్పడితే సహించేదిలేదని ఎంపీపీ యేచూరి సునీతాసాయిశంకర్ అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సాధారణ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. దుర్గి పంచాయతీలో భారీగా అవినీతి జరిగిందని, పనులు చేయకుండానే బిల్లులు చేశారని, ప్రతి పనికి డబ్బులు వసూలు చేస్తున్నారని జడ్పీటీసీ శెట్టిపల్లి యలమంద సమావేశం దృష్టికి తెచ్చారు. ఎంపీపీ మాట్లాడుతూ మండల అభివృద్ధికి అధికారులు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్నాయని, ప్రజలకు మందులను అందుబాటులో ఉంచాలని, అవినీతికి పాల్పడిన అధికారులపై విచారణ జరుపుతామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సత్యప్రసాద్, ఏవో శివప్రసాద్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

పత్తి పైరు పరిశీలన


వర్షాలకు దెబ్బతిన్న పత్తి పంటను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జగ్గారావు

సత్తెనపల్లి రూరల్, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని నందిగామలో దెబ్బతిన్న పత్తిపంటను జిల్లా వ్యవసాయ అధికారి ఎం జగ్గారావు గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పత్తి రైతులకు పలు సూచనలు చేశారు. అనంతరం సత్తెనపల్లి సబ్ డివిజన్ పరిధిలోని పీఏసీఎస్‌లు, జీడీసీఎంఎస్‌లు, ఏబీఎఫ్ఎస్ సీఎస్, ధూళిపాళ్ళ బ్రాంచ్ మొదలైన ప్రభుత్వ రంగ సంస్థల సీవోలు, ప్రెసిడెంట్‌లతో సమీక్ష నిర్వహించారు. ఎరువుల అమ్మకాల్లో జాగ్రత్తలు తీసుకోవాలని, ఈ పోస్ ద్వారానే ఎరువుల అమ్మకాలు జరపాలన్నారు. ఎరువుల నిల్వల్లో తేడా వుంటే చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఏడీఏ బీ రవిబాబు, ఏవో బీ సుబ్బారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

పత్తి చేలల్లో నీరు నిలవకుండా చూసుకోవాలి

మాచర్ల రూరల్, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): పత్తిపంటలో నీరు నిలవకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని ఏడీఏ జగదీశ్వరరెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ వర్షాల కారణంగా పంటలో నీరునిలిచిపోతే సూక్ష్మపోషక లోపాలు వస్తాయన్నారు. అధిక తేమతో కాయ కుళ్లిపోతుందన్నారు. పంటలో నీటిని తొలగించాక ఎకరాకు 10 కిలోల చొప్పున యూరియా, పొటాష్ బూస్టర్ మోతాదును వేయాలన్నారు. సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.

నీట మునిగిన పత్తి పొలాలు

● పరిశీలించిన వ్యవసాయ అధికారులు


క్రోసూరు: పత్తిమొక్కలను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు

అచ్చంపేట, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చిగురుపాడులో పత్తి పొలాలు నీట మునిగాయి. ఈ నేపథ్యంలో గురువారం క్రోసూరు ఏడీఏ వీ మస్తానమ్మ, ఏవో వెంకటేశ్వర్లు ఆ పొలాలను పరిశీలించారు. పంట రక్షణకు తక్షణం తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. వీరితో పాటు సిబ్బంది రవిప్రకాష్, షరీఫ్, పవన్ పాల్గొన్నారు.

● క్రోసూరు, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): మండలంలోని పీసపాడు, క్రోసూరు, అందుకూరు గ్రామాల్లో భారీ వర్షాల వల్ల ఏర్పడిన పరిస్థితులను వ్యవసాయ అధికారులు గురువారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని పత్తి పంటలను పరీక్షించారు. ఈ సందర్భంగా రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. సస్యరక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. కౌలు రైతులు తప్పనిసరిగా గుర్తింపు కార్డులు పొందాలన్నారు. కార్యక్రమంలో క్రోసూరు ఏడీఏ మస్తానమ్మ, ఏవో వేణుగోపాల్ పాల్గొన్నారు.

ఆక్రమణకు గురైన దేవదాయ భూమి స్వాధీనం

కారంపూడి, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): కారంపూడిలోని పల్నాటి వీరుల దేవాలయంకు చెందిన సర్వే నం.7, 8, 76లో 28 ఎకరాల భూమిని దుర్గి మండలం అడిగొప్పులకు చెందిన కొందరు 30 ఏళ్లుగా ఆక్రమించుకొని సాగు చేసుకుంటున్నారు. ఆక్రమణదారుల నుంచి ఈ భూమిని దేవదాయ శాఖ అధికారి కొల్లి హనుమంతరావు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఆక్రమణదారులతో మాట్లాడారు. సదరు భూమికి రూ.1500 కౌలును గురువారం కట్టించారు. ఈ సందర్భంగా హనుమంతురావు విలేకరులతో మాట్లాడుతూ ఇంకా పలుచోట్ల ఆక్రమణ భూములను పరిశీలించి స్వాధీనం చేసుకుంటామని తెలిపారు.





దొండ పందిరిని ముంచెత్తిన వరద నీరు, పోతార్లంక వద్ద వరద నీటిలో చిక్కుకున్న బీర తోట, కంద పంటలో చేరిన వరద నీరు

వరదకు.. లంకలు విలవిల

● ఉధృతంగా కృష్ణానది ప్రవాహం.. ● పల్లపు ప్రాంతాలను ముంచెత్తుతున్న వైనం.. మునిగిన వాణిజ్య పంటలు, ఇటుక బట్టీలు ● కొల్లూరు కరకట్టను తాకిన వరద ప్రవాహం.. గంట గంటకు పెరుగుతున్న వరద

కొల్లూరు, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి) : కృష్ణానదిలో వరద ఉధృతి పెరుగుతూ లోతట్టు ప్రాంతాలను వరద నీరు ముంచెత్తుతోంది. కొల్లూరు మండలంలోని చింతల్లంక, పోతార్లంక గ్రామాల వద్ద లోతట్టు ప్రాంతాల్లోని వాణిజ్య పంటలు అరటి, కంద, పసుపు, కూరగాయ తోటలు వరద ముంపునకు గురయ్యాయి. అరవింద వారధి ఎగువన ఉన్న గండిలో నుంచి వరద నీరు పెసర్లంక గ్రామాన్ని చుట్టుముట్టి గోతులను ముంచెత్తుతూ కొల్లూరు కరకట్టను తాకింది. పోతార్లంక, గాజుల్లంక మధ్యలో నదీ అంచులు కోతకు గురై వరద నీరు ఆ గండ్లలో నుంచి పల్లపు ప్రాంతాలను ముంచెత్తింది. గాజుల్లంక, పోతార్లంక, పెసర్లంక, కొల్లూరు గ్రామాల పరిధిలో ఉన్న ఇటుక బట్టీలన్నీ వరద నీటిలో చిక్కుకున్నాయి. గురువారం ఉదయం 4.50 లక్షల క్యూసెక్కులకు పైగా వరద నీటిని దిగువకు విడుదల చేశారు. గంట గంటకు వరద నీరు పెరుగుతూ సాయంత్రం సమయానికి 5.65 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేయడంతో కొల్లూరు కరకట్ట దిగువన ఆవులవారిపాలెం శివారులో రోడ్లపై ప్రవహించే విధంగా వరద నీరు పోటెత్తింది. 6 లక్షల క్యూసెక్కులకు పైగా వరద నీరు వస్తే లంక గ్రామాల్లో రోడ్లపై వరద నీరు ప్రవహించి లంక గ్రామాల రాకపోకలకు అంతరాయం ఏర్పడే అవకాశాలు ఉన్నాయి. ఎగువ నుంచి ఎంత వరద నీరు దిగువకు వస్తుందో చెప్పలేని పరిస్థితి నెలకొందని వచ్చిన నీటిని వచ్చినట్లుగానే ప్రకాశం బ్యారేజీ నుంచి విడుదల చేస్తున్నట్లుగా అధికారులు చెబుతున్నారు. వరద ఉధృతి మరింత పెరిగితే లంక గ్రామాల్లోని ప్రజలను ఏ క్షణమైన ఖాళీ చేసేందుకు యంత్రాంగం సమాయత్తమైంది. పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టారు. రేపల్లె ఆర్డీవో రామలక్ష్మి, కొల్లూరు తహసీల్దార్ కార్యాలయంలో మకాం వేసి వరద పరిస్థితిపై ఎప్పటికప్పుడు అధికారులను సమీక్షిస్తూ ముందస్తు చర్యలకు సిద్ధమవుతున్నారు.



ముంపు బారిన అరటి తోట



కొల్లూరు వద్ద వరద నీటిలో ఇటుక బట్టీలు

రైతులందర్నీ ఆదుకుంటాం

● నాలుగు నెలల్లో కురవాల్సిన వర్షాలు ఒక్కరాత్రిలోనే ● నష్టపోయిన రైతుల బాధలు మనస్సును కలిచివేశాయి ● నీరు తగ్గాక వ్యవసాయాధికారులు నష్టం అంచనా వేస్తారు ● తెనాలి డివిజన్‌లో పంట నష్టం పరిశీలించిన మంత్రి మనోహర్



నీటమునిగిన పంటపొలాలను పరిశీలిస్తున్న మంత్రి మనోహర్

తెనాలి రూరల్, ఆగస్టు14(ఆంధ్రజ్యోతి): నాలుగు నెలల పాటు కురవాల్సిన వర్షం నాలుగు గంటల్లో కువడం వల్లనే పంటలు మునిపోయి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పంటలు నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం తరుపున ఆదుకుంటాం.ఎవ్వరూ అధైర్యపడవద్దు. అన్నదాత కష్టం తెలిసిన ప్రభుత్వం మనదని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. గురువారం తెనాలి నియోజవర్గంలో ముంపుకు గురై పంటలు నష్టపోయిన రైతులను మంత్రి మనోహర్ అధికారులతో కలిసి పరామర్శించారు. పంటలు నీటమునిగి చెరువులను తలపిస్తున్న తీరును గమనించి రైతులతో మాట్లాడారు. ఇప్పటికే మూడు సార్లు వెద పద్ధతిలో నాట్లు వేశామని ఒక్కోసారి వెద పెట్టడానికి దాదాపుగా రూ.15వేల వంతున ఖర్చు చేశామని తెలిపారు. భారీ వర్షానికి పంటలన్ని మునిగిపోయి నీరు బయటకు వెళ్లే దారిలేక నష్టం వాటిల్లిందని ఆదుకోవాలని కోరారు. మంత్రి మనోహర్ మాట్లాడుతూ, వర్షం పూర్తిగా తగ్గిన తరువాత వ్యవసాయశాఖ అధికారులు పర్యటించి నష్టం అంచనావేస్తారని తెలిపారు. తప్పని సరిగా నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందించేలా ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందన్నారు. వాణిజ్యపంటలపై కూడా నష్టం అంచనావేస్తున్నామన్నారు. కొందరు కౌలు రైతులు తిరిగి వెద పెట్టుకునేందుకు విత్తనాలు అడిగారని వాటిని అందించేలా చూస్తానని వివరించారు.

అధికారులను అప్రమత్తం చేసిన మంత్రి

ప్రకాశం బ్యారేజ్ రెండో ప్రమాద హెచ్చరిక నేపథ్యంలో కొల్లిపర మండలం లంక గ్రామాల్లో వరద నీటి తాకిడికి ఆస్తి, ప్రాణ నష్టం కలుగకుండా తీసుకోవల్సిన ముందస్తు జాగ్రత్తలపై అధికార యంత్రాంగాన్ని మంత్రి మనోహర్ అప్రమత్తం చేశారు. వరద నీటి ప్రవాహాన్ని ముందుగా అంచనా వేయాలన్నారు. ముంపు ప్రాంతాల ప్రజల కోసం ముందస్తుగా రెండు బోట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రజలకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా బియ్యం, నూనె, గ్యాస్, ఇతర నిత్యవసర సరుకులు అందుబాటులో ఉంచాలన్నారు.

గాంధీజీ.. గుర్తులు

● స్వాతంత్ర్య సంగ్రామంలో మహాత్ముడి పర్యటనలు



పొన్నూరు పట్టణంలో నిర్మించిన గాంధీజీ ఆలయం

బ్రిటీష్ వారి కబంధ హస్తాల్లో చిక్కుకుని విలవిలలాడిన ఎందరో గాంధీజీ స్ఫూర్తితో స్వాతంత్ర్య పోరాటంలో భాగస్వాములయ్యారు. ఎందరో ఆస్తులను త్యాగం చేయగా.. పలువురు సంతానాన్ని కూడా వదులుకుని స్వాతంత్ర్య సంగ్రామంలో కీలక పాత్ర పోషించారు. ఈ క్రమంలో గాంధీజీ ఉమ్మడి గుంటూరు జిల్లాలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. గాంధీజీతో నడిచిన ఎందరో నేతలు ఆయా ప్రాంతాలకు ప్రత్యేకతను తీసుకువచ్చారు. స్వాత్రంత్ర్య దినోత్సవం సందర్భంగా నాటి గాంధీజీ గుర్తులు ఆంధ్రజ్యోతి పాఠకుల కోసం..

పొన్నూరులో.. గాంధీజీకి గుడి

పొన్నూరుటౌన్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): దేశ స్వాతంత్ర సంగ్రామంలో పొన్నూరు ప్రాంతానికి ప్రత్యేక స్థానం ఉంది. నిడుబ్రోలుకు చెందిన ఆచార్య ఎన్జీరంగా మహాత్మా గాంధీ సమకాలికుడిగా ఆయన అనుచరుడిగా గుర్తింపు పొందారు. ఆచార్య ఎన్జీరంగా సతీమణి భారతీదేవి కూడా స్వాతంత్ర సంగ్రామంలో పాల్గొన్నారు. వీరు సంతానాన్ని సైతం వద్దనుకుని స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్నారు. పొన్నూరుకి చెందిన చేనేత ఉద్యమనేత ప్రగడ కోటయ్య ఆచార్య ఎన్జీరంగా, మహాత్మా గాంధీల వెంట నడిచి అనేకమార్లు ఆంగ్లేయుల నిర్బంధాన్ని ఎదుర్కొన్నారు. పొన్నూరు మండలం తాళ్లపాలెం గ్రామానికి చెందిన ఆయుర్వేద వైద్యుడు జీయర్ దాస్ మహాత్మా గాంధీ ప్రియ శిష్యుడుగా పేరుపొందారు. ఎన్జీరంగా, జీయర్ దాసుల విజ్ఞప్తి మేరకు గాంధీ నిడుబ్రోలు రైల్వే స్టేషన్లో దిగి పాదయాత్రగా తాళ్లపాలెం చేరుకుని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రస్తుతం ఆ మార్గం గాంధీ మార్గంగా వినతికెక్కింది. గాంధీజీ పర్యటనకు గుర్తుగా గ్రామంలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసి నేటికీ స్మరించుకుంటున్నారు. స్వాతంత్ర సమరయోధుడు అదరాపురపు శేషగిరిరావు గాంధీజీకి పొన్నూరులోని భావనారాయణ స్వామి ఆలయ సమీపంలో 1955లో గుడిని నిర్మించారు.



తాళ్లపాలెం గ్రామానికి వెళ్లే గాంధీ మార్గం

ఉద్యమానికి ఊపిరిలూదిన నల్లూరు

రేపల్లె: రేపల్లె మండలం నల్లూరు గ్రామం స్వాతంత్ర పోరాటానికి ఊపిరిలూదింది. గ్రామస్థుల స్ఫూర్తిని మెచ్చిన మహాత్మాగాంధీ గ్రామంలో పర్యటించారు. ఈ సమయంలో నల్లూరు వాసులు తమ దేహాలపై ఉన్న అభరణాలను గాంధీకి విరాళంగా అందించారు. స్వాతంత్ర్యపోరాటంలో ఒకరి భావాలు ఒకరు అర్థం చేసుకోవాలంటే అందరికీ ఒకే భాష ఉండాలని నేతలు గుర్తించి గ్రామస్థులకు తెనాలికి చెందిన వెంకటప్పయ్య హిందీతోపాటు ఉద్యమ తరగతులు నిర్వహించారు. ఉప్పు సత్యాగ్రహం, విదేశీ వస్తు బహిష్కరణ, ఇలా అనేక ఉద్యమాలు ఆనాడు సాగించారు. 1934 జనవరి 18న గాంధీ స్థూపం నిర్మించారు. అది నాటి త్యాగాలకు జ్ఞాపక చిహ్నంగా నిలిచింది.



నాడు ఉద్యమకారులు నల్లూరులో నిర్మించిన గాంధీ స్థూపం



పేటేరులో స్వాతంత్ర్య సమర యోధుల గుర్తుగా ఏర్పాటు చేసిన స్థూపం

పేటేరులో నడియాడిన గాంధీజీ

రేపల్లె: రేపల్లె మండలం పేటేరు గ్రామంలో గాంధీ 1943లో ఆంధ్రరత్న గోపాలకృష్ణయ్య గ్రంధాలయంలో బసచేసి ఉద్యమకారులను చైతన్య పరిచారు. ఉద్యమాలకు ఊపిరిగా ఉన్న పేటేరు గ్రామంలో 28 మంది స్వాతంత్ర్య, ఉప్పు సత్యాగ్రహంలో కీలక పాత్ర పోషించి జైలు జీవితాన్ని గడిపారు. గాంధీజీ నడియాడిన ప్రాంతంలో గుర్తుగా 1955లో విగ్రహాన్ని నిర్మించారు. నల్లూరుపాలెం గ్రామాన్ని కూడా గాంధీజీ సందర్శించారు. దీనికి గుర్తుగా 1946లో గ్రామ నడిబొడ్డులో గాంధీజీ విగ్రహాన్ని నెలకొల్పారు.



పేటేరులో గాంధీజీ బస చేసిన భవనం

రెంటచింతలలో గాంధీ బహిరంగ సభ



మహాత్మాగాంధీ బహిరంగ సభ ఏర్పాటు చేసిన వైఆర్ఎస్ హైస్కూల్

రెంటచింతల: జాతిపిత మహాత్మాగాంధీ రెంటచింతలలో 95 ఏళ్ల క్రితం ఏప్రిల్ 21, 1929న పర్యటించారు. ఉప్పుసత్యాగ్రహం ప్రారంభానికి ముందు గాంధీ వైఆర్ ఎస్ హైస్కూల్ ప్రాంగణానికి వచ్చి భారీ బహిరంగ సభలో ప్రసంగించారు. నాళం మట్టపల్లి, పెరుమాళ్ల శాయన్న, దుగ్గరాజు నరసింహయ్య, ఏచూరి వెంకయ్య, గుండా వెంకటరత్నం, కట్టమూరి సంజీవయ్యలు చీరాల వెళ్లి దుగ్గిరాల గోపాలకృష్ణయ్యను కలిసి మహాత్ముడ్ని రెంటచింతలకు వచ్చేలా ఒప్పించాలని కోరారు. సదరు నేతలు బందర్‌లో ఉన్న గాంధీని కలిసి రెంటచింతలకు వచ్చేలా చేశారు. పాఠశాల ప్రాంగణంలో తాటాకు పందిళ్లు వేసి 800 పై చిలుకు రాట్నాలు వేశారు. జలియన్‌వాలాబాగ్ ఘటనలో తీవ్రంగా గాయపడిన పంజాబ్‌కేసరి లాలాజిపతిరాయ్ పేరున రెంటచింతలలో అదేరోజున ఎలిమెంటరీ పాఠశాలను ఏర్పాటు చేయాలని కోరగా అందుకు అంగీకరించిన గ్రామ పెద్దలు ఎల్ఎల్ఆర్ స్కూల్‌ను ఏర్పాటు చేశారు. ఇప్పటికీ ఆ పాఠశాల కొనసాగుతూనే ఉంది.

గాంధీ నాటిన మొక్కకు 92 ఏళ్లు



కావూరు వినయాశ్రమంలో పెరిగిన గాంధీ నాటిన అశ్వద్ధ వృక్షం



కావూరు వినయాశ్రమంలో 23-12-1933న అశ్వద్ధమొక్క నాటుతున్న గాంధీ

రేపల్లె, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): చెరుకుపల్లి మండలం కావూరు గ్రామానికి చెందిన తుమ్మల బసవయ్య, దుర్గాంబ దంపతులు మహాత్మాగాంధీ స్ఫూర్తితో 50 ఎకరాల భూమిని వి నయాశ్రమం స్థాపనకు ఇచ్చారు. 1933లో ఇక్కడకు వచ్చిన గాంధీజీ అశ్వద్ధ వృక్షాన్ని నాటారు. ఈ మొక్కకు ప్రస్తుతం 92 ఏళ్లు. వినయాశ్రమం ప్రారంభించి రాజకీయ పాఠశాలకు తెరతీశారు.

స్త్రీ శక్తికి.. సిద్ధం

(7వ పేజీ తరువాయి)

అవగాహన కల్పించేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఫ్లెక్సీల రూపంలో డిస్‌ప్లే చేశారు. మహిళల ఉచిత ప్రయాణానికి పల్నాడు జిల్లాలో 399 బస్సులను ఆర్టీసీ సిద్ధం చేసింది. చీరాల బస్టాండ్ వేదికగా శుక్రవారం సాయంత్రం స్త్రీశక్తి పథకాన్ని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రారంభించనున్నారు. జిల్లా వ్యాప్తంగా 87 రూట్లలో ఆర్టీసీ సర్వీసులు నడుస్తుండగా, 90 శాతం రూట్లలో స్త్రీశక్తి పథకం అమలుకానుంది.

రద్దీ దృష్ట్యా భద్రతపై ప్రత్యేక శ్రద్ధ..

శుక్రవారం నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలవుతున్న దృష్ట్యా భద్రతపై ఆర్టీసీ ప్రత్యేక శ్రద్ధ పెట్టనున్నది. గతంతో పోలిస్తే బస్సుల్లో ప్రయాణించే మహిళల సంఖ్యలో దాదాపు 25 శాతం పెరుగుదల నమోదు కానుందనే అంచనాలు ఉన్నాయి. దీనిని దృష్టిలో పెట్టుకుని అటు బస్సుల్లో, ఇటు డిపోలు, బస్టాండ్ ప్రాంగణాల్లో కూడా పెరిగే రద్దీని సమర్థంగా నిర్వహించడానికి సిబ్బందికి ఇప్పటికే కొన్ని సూచనలు చేసినట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. మహిళల భద్రతతో పాటు వారితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సిబ్బందికి చెబుతున్నారు. ఆరంభంలో అవగాహన లేక అనుమతి లేని బస్సుల్లో కూడా మహిళలు ఎక్కే అవకాశం ఉందని, సంయమనంతో ఉండి వారికి సమాధానం చెప్పాలని ప్రభుత్వం సిబ్బందికి సూచిస్తోంది.

ఉచిత ప్రయాణం వర్తించే బస్సులు..

స్త్రీ శక్తి పథకంలో భాగంగా ఆర్టీసీలో ఐదు రకాల బస్సులకు మహిళలకు ఉచిత ప్రయాణం వర్తించేలా ప్రభుత్వం ఇప్పటికే జీవో జారీ చేసింది. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరి, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ సర్వీసుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించనున్నట్లు స్పష్టం చేశారు. ఈ మేరకు పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు బస్సుల్లో మహిళల రద్దీ 20 నుంచి 30 శాతం మేరా పెరిగే అవకాశం ఉందని ఆ మేరకు ఏర్పాట్లు చేశారు. పల్లెవెలుగు బస్సుల్లో ఫుట్ బోర్డు విస్తరణ, లోపల నిల్చొన్న మహిళలు పట్టుకునేలా హ్యాండిల్ స్లింగ్స్, అత్యవసర ద్వారం వంటి ఏర్పాట్లు చేశారు.






అమరావతిలో నిర్మించే బసవ తారకం కేన్సర్ ఆసుపత్రి నమూనా

అత్యాధునికంగా బసవ తారకం ఆసుపత్రి

గుంటూరు మెడికల్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాద్‌లో పాతికేళ్లుగా క్యాన్సర్ సంరక్షణలో విశ్వసనీయమైన పేరుగాంచిన బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, తన ప్రయాణంలో సరి కొత్త అధ్యాయాన్ని ప్రారంభించింది. విభజిత ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలోని తుళ్లూరు సమీపంలో బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ కొత్త క్యాన్సర్ కేర్ క్యాంపస్ నిర్మాణ పనులు ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్‌లోని కాపిటల్ రీజియన్ అమరావతిలోని తుళ్లూరులో పదేళ్ల కిందట గత టీడీపీ ప్రభుత్వం 15 ఎకరాల స్థలం కేటాయించింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆసుపత్రి నిర్మాణ పనులు ఏమాత్రం ముందుకు సాగలేదు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోనికి రావడంతో ఎట్టకేలకు కేన్సర్ ఆసుపత్రి నిర్మాణం ప్రారంభమైంది. ఆసుపత్రి నిర్మాణానికి సంబంధించి చిత్రాలు గురువారం బయటకు వచ్చాయి.

గుంటూరు రైల్వే డివిజన్... సెక్యూరిటీ కమిషనర్‌కి రాష్ట్రపతి పతకం



గుంటూరు, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): గుంటూరు రైల్వే డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ జీ మధుసూదనరావుకు ప్రతిష్టాత్మకమైన రాష్ట్రపతి పోలీసు పతకం వరించింది. గురువారం కేంద్ర ప్రభుత్వం ఈ అవార్డుని ప్రకటించింది. 1989లో ఆర్‌పీఎఫ్‌లో సబ్ ఇన్‌స్పెక్టర్‌గా మధుసూదనరావు విధుల్లో చేరారు. గత 36 సంవత్సరాలుగా ఆయన చేసిన కృషి, చూపిన ధైర్యసాహసాలకు కేంద్రం ఈ ప్రతిష్టాత్మకమైన రాష్ట్రపతి పతకాన్ని ప్రకటించింది. అసిస్టెంట్ సెక్యూరిటీ కమిషనర్‌గా పదోన్నతిపై ఆయన 2014 నుంచి 2025 వరకు రైల్వేబోర్డు, రైల్ వీల్ ఫ్యాక్టరీ, మౌలాలి, విజయవాడ డివిజన్లలో విధులు నిర్వహించారు. గత నెల 23వ తేదీన డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్‌గా ఆయన ఉద్యోగోన్నతి పొందారు. 2016లో ఇండియన్ పోలీసు మెడల్, 2014లో జీఎం మెడల్, ఐదు పీసీఎస్‌సీ అవార్డులు, 16 డీఆర్‌ఎం అవార్డులను ఆయన గతంలో అందుకొన్నారు. ఆయన్ను డీఆర్‌ఎం సుధేష్ణ సేన్, ఏడీఆర్‌ఎం రమేష్, ఇతర అధికారులు అభినందించారు.

భారీ వర్షం.. నష్టం.. కష్టం

(7వ పేజీ తరువాయి)

నీరు ప్రవహించడంతో రాకపోలకు అంతరాయం ఏర్పడింది. క్రోసూరు మండలంలోని దొడ్లేరులో గృహాల్లోకి నీరు చేరి ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. అమరావతి మండలంలో నరుకుళ్లపాడు, ఎండ్రాయి వాగుల వెంబడి వరదనీరు భారీగా ప్రవహిస్తుంది. వరద ప్రభావంతో నరుకుళ్లపాడు వద్ద అమరావతి గుంటూరు రహదారి పక్కన మట్టి కొతపడింది. వరదనీటిలో ఉన్న మొక్కలు నల్లబడుతూ మొక్కలు ఎండిపోయే పరిస్థితి నెలకుంది. తుంగభద్ర, కొల్లిమర్ల డ్రైయిన్‌తో పాటు చేబ్రోలు మండలంలోని గుంటూరు నల్లడ్రెయిన్ ఉధృతి రెండో రోజు కూడా కొనసాగింది. డ్రెయిన్‌పై నుంచి వచ్చే వరద నీటితో పొన్నూరు, చేబ్రోలు మండలాల్లోని వరి పొలాల్లోని వాన నీరు బయటకు వెళ్లే అవకాశం లేకుండా పోయింది. తాడికొండ మండలంలో భారీ వర్షానికి 11,461 ఎకరాల్లో పంటలు నీటమునిగినట్లు వ్యవసాయశాఖ అధికారులు నివేదికలు సిద్ధం చేశారు. గురువారం కూడా కొండవీటి వాగు, ఎర్రవాగు ఉధృతంగా ప్రవహించాయి.

వెద వెతలు

గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో తొలుత వర్షాభావ పరిస్థితుల్లో ఖరీఫ్‌లో వరి సాగు విషయంలో అధికశాతం రైతులు వెద పద్ధతి వైపే మొగ్గు చూపారు. ఎకరానికి రూ.పది వేల వరకు ఖర్చు చేశారు. గత నెలలో, ప్రస్తుతం కురిసిన భారీ వర్షాల ధాటికి వరి నష్టపోయినట్లు రైతులు వాపోతున్నారు. పెట్టిన పెట్టుబడి మొత్తం వర్షార్పణమైనట్లేనని అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. వరిపైరు లేత దశలో ఉందని ఇప్పటికే 48 గంటల నుంచి నీళ్లలోనే ఉందని, అది కుళ్లిపోవడం ఖాయమని, పెట్టిన పెట్టుబడి అంతా నష్టపోవడమేననే రైతులు వాపోతున్నారు. వరుణుడు గురువారం శాంతించినా రెండు రోజుల నుంచి పైర్లు ముంపులోనే ఉండడంపై రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పూర్తిస్థాయిలో నష్టం తేలడానికి మరో రెండు రోజుల సమయం పడుతుందని వ్యవసాయశాఖ చెబుతోంది. పొలాల్లో నిలిచిన నీళ్లను బయటకు పంపడానికి ఉన్న అన్ని అవకాశాలను పరిశీలిస్తున్నామని, రైతులకు కూడా ఈ విషయంలో ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నామని అధికారులు చెబుతున్నారు.

బాపట్ల జిల్లాలో 16,309 హెక్టార్లు ముంపు

గురువారం బాపట్ల జిల్లా వ్యాప్తంగా 13 మీమీ. సగటు వర్షపాతం కురవగా అత్యధికంగా కారంచేడు మండలంలో 23 మీమీ. వర్షం కురిసింది. వర్షాల ధాటికి జిల్లా వ్యాప్తంగా ముంపు బారిన పడిన పైర్ల విస్తీర్ణంపై వ్యవసాయశాఖ ప్రాథమిక అంచనాలు రూపొందించింది. 9 మండలాల పరిధిలోని 69 గ్రామాలపై కుండపోత వర్షాల ప్రభావం ఉన్నట్లు తేల్చారు. వరి 16,197, వేరుశనగ 112 హెక్టార్లలో ముంపునకు గురికాగా 21,108 మంది రైతులపై ప్రభావం చూపినట్లు అధికారులు ప్రభుత్వానికి నివేదించారు. ఇవి ప్రాథమిక అంచనాలేనని, పొలాల్లో వరద తగ్గుముఖం పట్టాక కచ్చితత్వంతో కూడిన గణన ఉంటుందని అధికారులు తెలిపారు.

నకరికల్లులో అత్యధికంగా 90.8 మీమీ..

పల్నాడు జిల్లాలోని నకరికల్లు మండలంలో అత్యధికంగా 90.8 మీమీ వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ గురువారం వెల్లడించింది. వెల్దుర్తి మండలంలో 84, కారంపూడి 82.6, రాజుపాలెం 77.2, పిడుగురాళ్ల 56.8, సత్తెనపల్లి 54.8, అమరావతి 50.8, పెదకూరపాడు 50.2 దాచేపల్లి 45.2, అచ్చంపేట 43.2, నరసరావుపేట 40.2, మాచర్ల 38, గురజాల 38.8, ఈపూరు 37.2, దుర్గి 26.8, బొల్లాపల్లి 30.8, వినుకొండ 23.8, నూజెండ్ల 22.8, శావల్యాపురం 23.6, రొంపిచర్ల 18.2, ముప్పాళ్ల 38.6, నాదెండ్ల 20.2, చిలకలూరిపేట 18.4, యడ్లపాడు మండలాల్లో 22.2 మీమీ వర్షపాతం నమోదైంది.



మువ్వన్నెల్లో.. ఎయిమ్స్

శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళగరి ఎయిమ్స్ ఆస్పత్రి భవనాలను మువ్వన్నెల విద్యుద్దీప కాంతులతో శోభాయమానంగా అలంకరించారు. మూడు రంగుల్లో వెలుగులీనుతున్న ఎయిమ్స్ భవనాలు సందర్శకులను కట్టిపడేస్తున్నాయి. - ఆంధ్రజ్యోతి, మంగళగిరి



పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట

నేడు చీఫ్ విప్ జీవీ ప్రజాదర్బార్

వినుకొండ టౌన్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): వినుకొండ నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం చీఫ్ విప్ కార్యాలయంలో 'ప్రజాదర్బార్' నిర్వహిస్తున్నట్లు కార్యాలయ వర్గాలు గురువారం ఒక ప్రకటనలో తెలిపాయి. ఉదయం 11.00గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజల నుంచి జీవీ వినతులు స్వీకరిస్తారని వెల్లడించారు. సమస్యల సత్వర పరిష్కారానికి జీవీ ప్రాధాన్యం ఇస్తారని, వివిధ సమస్యలు విభాగాల వారీగా విభజించి సంబంధిత శాఖలకు పంపి పరిష్కారానికి కృషి చేస్తారన్నారు.

భారత్‌ను అభివృద్ధిపథంలో నడిపేందుకు కలిసికట్టుగా సాగాలి

● చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

వినుకొండ టౌన్, ఆగస్టు 14 (ఆంధ్ర జ్యోతి): ఎంతోమంది మహనీయుల త్యాగ ఫలితంతో సాధించుకున్న స్వాతంత్రాన్ని నిలుపుకునేందుకు, భారత్‌ను అభివృద్ధి పథంలో నడిపేందుకు అందరం కలిసికట్టుగా సాగాలని చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు పిలుపునిచ్చారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు వినుకొండ నియోజకవర్గ ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఆనందాలు నిండుగా సాగే జెండా పండుగ మన దేశ సమత, మమతలకు నిదర్శనం. శాంతి, అహింస, సామరస్యాలతో మెలుగుతూ మువవెన్నల పతాకంలా కలిసి మెలిసి ఉందాం అని పిలుపునిచ్చారు.

చిలకలూరిపేట నియోజకవర్గ టీడీపీ రైతు, ఎస్సీ సెల్ కార్యవర్గం ఎన్నిక

చిలకలూరిపేట, ఆగస్టు14 (ఆంధ్రజ్యోతి): టీడీపీ కార్యాలయంలో గురువారం జరిగిన సంస్థాగత ఎన్నికలలో చిలకలూరిపేట నియోజకవర్గ టీడీపీ రైతు, ఎస్సీ సెల్ కార్యవర్గాన్ని పార్టీ శ్రేణులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నియోజకవర్గ రైతు కమిటీ అధ్యక్షుడిగా అంబటి సోంబాబు, ఉపాధ్యక్షుడిగా యలగాల సాంబయ్య, దండా వెంకట్రావు, ఉప్పలపాటి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శిగా నల్లూరి బ్రహ్మయ్యలు ఎన్నికయ్యారు. ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా కొండా వీరయ్య, ఉపాధ్యక్షుడిగా జె.యేసురాజు, గుడిమెట్ల రవి, జొన్నలగడ్డ ఫ్రాన్సిస్, ప్రధాన కార్యదర్శిగా జంగ్రాజుపల్లి యేసయ్యలు ఎన్నికయ్యారు. ఎన్నికలో పార్టీ నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ కరిముల్లా, పఠాన్ సమద్ ఖాన్, మద్దుమాల రవి, జవ్వాజి మదన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, మురకొండ మల్లిబాబు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీలు ఎమ్మెల్యే ప్రతిపాటి పుల్లారావుకు కృతజ్ఞతలు తెలిపారు.

పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికల్లో టీడీపీ గెలుపుపై సంబరాలు

నాదెండ్ల, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నికల్లో టీడీపీ గెలుపొందటంపై మండలంలోని అమీన్‌సాహెబ్‌పాలెంలో టీడీపీ వారు సంబరాలు చేసుకున్నారు. గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి కొబ్బరి కాయలు కొట్టి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి గుర్రం నాగ పూర్ణచంద్రరరావు, నాయకులు కోటేశ్వరరావు, సింగయ్య, సాంబశివరావు, బంగారు బాబు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



పూడిక తీసిన పంట కాలువ, వెల్లటూరులో పంట కాలువల రోడ్డు

పంట కాలువలకు మహర్దశ

● 14 సంవత్సరాల తర్వాత మరమ్మతులు
● ఇక్కట్లు తీరినట్లేనని రైతుల్లో హర్షాతిరేకాలు

బొల్లాపల్లి, ఆగస్టు 14 (ఆంధ్ర జ్యోతి): మండలంలోని పేరూరుపాడు నుంచి సరికొండపాలెం వరకు పంట కాలువలకు మహర్దశ పట్టింది. గత 14 సంవత్సరాలుగా పంట కాలువలు మరమ్మతులకు నోచుకోక నడిచేందుకు రోడ్లు సరిగా లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు సహకారంతో నీటి సంఘం అధ్యక్షుడు కామిశెట్టి ఏడుకొండలు మూడు కిలోమీటర్ల మేర పొలాల బాటలు, పూడికతీత పనులను చేయించారు. 14 ఏళ్లుగా పడుతున్న ఇక్కట్లు తీరినట్లేనని పేరూరుపాడు, సరికొండపాలెం, వెల్లటూరు గ్రామాలకు చెందిన రైతులు ఆనందం వ్యక్తం చేశారు.



ముసమాక వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న వాగు

వర్షాలతో ఉధృతంగా వాగులు

రొంపిచర్ల, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గ్రామాల్లో గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. విప్పర్లపల్లి, మునమాక, మాచవరం, అన్నవరం, ముత్తనపల్లి, రెడ్డిపాలెం, గ్రామాల్లోని వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. విప్పర్లలలో వరి నారు మడులకు చల్లిన విత్తనాలు దెబ్బతిన్నాయి. ఎకరాకు రూ.3వేలు నష్టం వాటిల్లినట్టు రైతులు తెలిపారు. వాగుల ఉధృతిని తహసీల్దార్ బండి నిర్మల ఎస్ఐ మణికృష్ణ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. సిబ్బందిని అక్కడ ఉంచారు.

పొంగిన కుప్పగంజి వాగు... రాకపోకలకు అంతరాయం

నాదెండ్ల, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలో ప్రవహిస్తున్న కుప్పగంజి వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నది. ఎగువ ప్రాంతంలో భారీ వర్షాలు పడటంతో గురువారం తెల్లవారు జాము నుంచి కుప్పగంజికి వరద ఉధృతి పెరిగింది. చిలకలూరిపేట నుంచి శివప్రియనగర్ మీదుగా గణపవరం మార్గంలో ఉన్న కుప్పగంజి వాగు చప్టా పైనుంచి వరద నీరు ప్రవహించటంతో రాకపోలకు అంతరాయం ఏర్పడింది. పోలీసులు, వాహనదారులు, ఆయా గ్రామాల ప్రజలు ఆ వైపు వెళ్ళకుండా చర్యలు చేపట్టారు.



గణపవరం వద్ద చప్టా పైనుంచి ప్రవహిస్తున్న వరద నీరు



ప్రజల తీర్పును జగన్ గౌరవించాలి

● ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు

నరసరావుపేట టౌన్, ఆగస్టు 14 (ఆంధ్ర జ్యోతి): పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నికలలో కూటమి అభ్యర్థులు ఘనవిజయం సాధించారని, ప్రజల తీర్పును జగన్‌మోహన్ రెడ్డి గౌరవించాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. గురువారం నరసరావుపేటలోని టీడీపీ నియోజకవర్గ కార్యాలయంలో మీడియా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ ప్రజల తీర్పును శిరసావహించాలన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగాయని, ప్రజలు 33ఏళ్ల తరువాత స్వేచ్ఛగా ఓట్లు వేసుకున్నారని అన్నారు. వైసీపీ పాలనలో ఏనాడైనా ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలలో నామినేషన్లు వేయనిచ్చారా అని ఆలోచించుకోవాలన్నారు. నామినేషన్లు వేసిన వారిమీద దాడులు చేశారు, గంజాయి కేసులు పెట్టారని, మద్యం, ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టించారన్నారు. చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ మీద నమ్మకంతో రెండుచోట్ల గెలిపించారన్నారు. ఆనాడు అక్రమంగా చంద్రబాబు నాయుడుని జైలులో పెట్టినప్పుడు జగన్‌మోహన్‌రెడ్డికి ఇవేమి గుర్తు రాలేదా అని ప్రశ్నించారు. అసెంబ్లీ సాక్షిగా చంద్రబాబు నాయుడు కుటుంబాన్ని అవహేళన చేశారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి చేసిన అక్రమాలు, అవినీతి, దాడులు చూసి ప్రజలు వైసీపీని భూస్థాపితం చేశారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డిని పులివెందులలో ఓడిద్దామని ప్రజలందరూ పనిచేస్తున్నారన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి చంద్రబాబునాయుడు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి పెన్షన్ రూ.3వేలు చేయడానికి ఐదేళ్లు పట్టిందన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లను చంద్రబాబునాయుడు రూ.3వేలు ఉండేది రూ.4వేలు చేశారన్నారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం కూడా అమలు చేశారన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలందరికీ ఉచితంగా బస్సు ప్రయాణం ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి మహిళకు రూ.1500లు ఖాతాలో వేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. పులివెందుల, ఒంటిమిట్టలో అందరూ కష్టపడి పనిచేయడం వలన కూటమి గెలిచిందన్నారు. వెక్కివెక్కి ఏడ్వడం, కిందపడి దొర్లడం వైసీపీ నాయకులకు అలవాటేనన్నారు.

గడచిన ఐదేళ్లలో నరసరావుపేటలో అప్పటి ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అవినీతి, అక్రమాలు, భూకబ్జా చేశారని, అభివృద్ధి లేదన్నారు. ఒక్కసారి ముఖ్యమంత్రి అయినందుకు జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించాడన్నారు. కూటమి ప్రభుత్వం 2047 దాకా ఇలానే ఉంటుందన్నారు. సమావేశంలో గూడూరు శేఖర్, పట్టణ అధ్యక్షుడు గట్టుపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న పల్నాడు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గర్నెపూడి అలెగ్జాండర్, వినుకొండ ఇన్‌చార్జి రామాంజనేయులు, పార్టీ శ్రేణులు

రాహుల్ గాంధీకి అండగా నిలబడదాం

● వినుకొండ నియోజకవర్గ ఇన్‌చార్జి రామాంజనేయులు

వినుకొండ, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వినుకొండ నియోజకవర్గ ఇన్‌చార్జి బోయపాటి రామాంజనేయులు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న పల్నాడు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గర్నెపూడి అలెగ్జాండర్ మాట్లాడుతూ దేశంలో బీజేపీ ప్రభుత్వ అండదండతో దేశ ఎన్నికల సంఘం అనేక చోట్ల దొంగ ఓట్లను చేరుస్తోందని, కేంద్ర ఎన్నికల సంఘం చేసిన మోసాలను సంఖ్యలతో సహా రాహుల్ గాంధీ బయటపెట్టారని, ఇప్పటికైనా ఎన్నికల సంఘం మొద్దు నిద్రలేచి చేసిన తప్పు ఒప్పుకొని జరిగిన తప్పును సరిజేయాలని కోరారు. మోడీ సర్కారు నాయకుల మెప్పుకోసం రాజ్యాగాన్ని ఉల్లంఘించి ఈ అధికారులు తప్పు చేశారో వారిని రాబోయే రోజుల్లో బోనులో నిలబెడతామని హెచ్చరించారు. అలానే రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ చీఫ్ వైఎస్ షర్మిల రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని, పార్టీ బలోపేతానికి స్థానిక ఇన్చార్జి బోయపాటి రామాంజనేయులుతో కలసి పనిచేసి ఈ వినుకొండ నియోజకవర్గంలో మళ్ళీ కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్నాడు జిల్లా కాంగ్రెస్ అధికారి ప్రతినిధి రెడ్డిబోయిన ప్రసన్నకుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, యువజన కాంగ్రెస్ నేత పఠాన్ కరీముల్లాఖాన్, పల్నాడు జిల్లా అసంఘటిత కార్మిక విభాగం అధ్యక్షుడు పిడుగు విజయ్, వినుకొండ రూరల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అడపాల శ్రీనివాసరావు, వినుకొండ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కందుల దేవ, ఎస్సీ సెల్ నాయకులు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఏఎంరెడ్డి ఫార్మసీ విద్యార్థుల హర్ ఘర్ తిరంగా ర్యాలీ

నరసరావుపేట టౌన్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా మండలంలోని పెట్లూరివారిపాలెంలో ఏఎంరెడ్డిఫార్మసీ విద్యార్థులు గురువారం ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ ప్రారంభోత్సవంలో పాల్గొన్న కళాశాల కార్యదర్శి అట్లూరి శాంతి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఎందరో వీరుల త్యాగఫలంగా స్వాతంత్ర వాయువును అంతా ఆస్వాదిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ జాతీయభావం కలిగి భారతీయులంతా ఒక్కటే అనే నినాదాన్ని చాటిచెప్పే విధంగా ప్రతి ఒక్క ఇంటి పైన త్రివర్ణ భారతీయ జెండా ఎగరవేయాలన్నారు. ప్రధాని నరేంద్రమోడీ ఆదేశాలకు అనుగుణంగా ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. ప్రిన్సిపాల్ వీ బార్గవ్ భూషణరావు మట్లాడుతూ త్రివర్ణ జెండాని అందరూ గౌరవిస్తూ ప్రతి ఇంటి ఆవరణలో ప్రదర్శించాలన్నారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డీ అశోక్‌కుమార్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాల మహానాడు నియోజకవర్గ గౌరవాధ్యక్షుడిగా రామయ్య

నరసరావుపేట టౌన్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): పల్నాడు జిల్లా నరసరావుపేట నియోజకవర్గ మాల మహానాడు గౌరవాధ్యక్షుడిగా అంబటి రామయ్యను నియమించారు. గురువారం ఈ మేరకు జిల్లా కేంద్రం నరాసరావుపేట కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు గోదా జాన్‌పాల్ నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంబటి రామయ్య మాట్లాడుతూ జాతి ప్రజల పక్షాన ఐక్యత కోసం నిస్వార్థంగా పనిచేస్తానని అన్నారు. పదవికి కారణమైన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ విస్తాల జయరావు, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు సేవా సామేలు, కోపూరి సురేష్, నన్నం రాము, గేరపాటి మోహన్‌రావు, గోదా నీలాంబరం, కొండా ప్రకాష్, వాసుపల్లి ప్రసాద్, అంబటి లోహిత్, చరణ్‌బాబు, గోపి, తదితరులు పాల్గొన్నారు.

'విజ్ఞాన్' ఇన్‌క్యుబేషన్ సెంటర్‌ను సందర్శించిన ఈశ్వర్ విద్యార్థులు

నరసరావుపేట టౌన్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు గురువారం విజ్ఞాన యూనివర్శిటీ ఇన్‌క్యుబేషన్ సెంటర్‌ను సందర్శించారని ప్రిన్సిపాల్ డాక్టర్ జీ నాగమల్లేశ్వరరావు బుధవారం తెలిపారు. ఇలాంటి సందర్శనలు విద్యార్థులకు సిద్ధాంతాన్ని, ప్రాక్టికల్ జ్ఞానంతో అనుసంధానం చేస్తాయన్నారు. అకడమిక్ పరిధిని దాటి విద్యార్థులు ఆవిష్కరణలలో ముందుకురావాలని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నజీమా అన్నారు. ఎండీ షేక్ మస్తాన్ షరీఫ్, కరస్పాండెంట్ షేక్ కరీమ్ మొహీద్దీన్‌లు మాట్లాడుతూ ఇండస్ట్రీ-అకడమిక్ కలయికతోనే మార్కెట్ రెడీ గ్రాడ్యుయేట్స్ తయారవుతారన్నారు. పారిశ్రామిక వాతావరణాన్ని పెంపొందించడానికి కట్టుబడి ఉన్నామని చెప్పారు. కార్యక్రమంలో చైర్మన్ షేక్ మీరావలి, ఎంబీఏ అండ్ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ షేక్ ముజీర్, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు కొండవీడు ఈఎన్‌టీ వైద్యశాలలో మెగా వైద్య శిబిరం

నరసరావుపేట లీగల్, ఆగస్టు 14, (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కొండవీడు ఈఎన్‌టీ వైద్యశాలలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు వైద్యశాల నిర్వాహకులు డాక్టర్ జగన్మోహన్‌రెడ్డి గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం ఉదయం 10గంటలకు తమ వైద్యశాలలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి శిబిరాన్ని ప్రారంభిస్తారన్నారు. మధ్యాహ్నం మూడు గంటల వరకు వైద్యపరీక్షలు కొనసాగుతాయన్నారు. శిబిరంలో గొంతు, ముక్కు, చెవికి సంబంధించిన అన్నిరకాల పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తామన్నారు. మందులు కూడా ఉచితంగానే అందజేస్తామన్నారు. ఆపరేషన్ అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ లేకపోయినా ఉచితంగా ఆపరేషన్ చేస్తామన్నారు. యంత్ర పరికరాలపై 30శాతం రాయితీ ఇస్తామన్నారు. ఈ శిబిరాన్ని ప్రజలు సద్వినియోగ పరచుకోవాలని ఆయన కోరారు. శిబిరంలో వైద్యశాలకు చెందిన పలువురు డాక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.



వినుకొండలో ఉన్న ఐనవోలు పోలీసు స్టేషన్

పట్టణం నుంచి పోలీసింగ్

మండలంలో లేని పోలీసు స్టేషన్

నూజెండ్ల, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఐనవోలులో బ్రిటీషు కాలంలో పోలీసు స్టేషన్ ఏర్పాటు చేసి పాలన సాగించారు. కాగా ఐనవోలులోని పోలీసు స్టేషన్ భవనం, క్వార్టర్స్ శిథిలావస్థకు చేరుకోవటంతో, వినుకొండ పరిసరాల్లో నక్సలైట్ల దాడుల నేపథ్యంలో అధికారులు పోలీసు స్టేషన్‌ను వినుకొండకు తరలించారు. గత 25 సంవత్సరాలుగా వినుకొండలోని పోలీసు స్టేషన్ నుంచే పరిపాలన సాగిస్తున్నారు. ఇటీవల కాలంలో వినుకొండ నుంచి బండ్లమోటు పోలీసు స్టేషన్ బొల్లాపల్లికి, శావల్యాపురం పోలీసు స్టేషన్‌ను శావల్యాపురంనకు తరలించారు. కానీ నూజెండ్లలో భవనాలు లేక పోవటంతో నేటికి వినుకొండలోనే కొనసాగిస్తున్నారు. పరిపాలన సౌలభ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం మండలాల వ్యవస్థను ఏర్పాటు చేసి మండల స్థాయి అధికారులందరూ మండల కేంద్రంలో ఉండి సేవలందిస్తుండగా పోలీసులు మాత్రం పక్క మండలంలోని వినుకొండ పట్టణం నుంచి పాలన సాగించటంపై మండల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో ఉండే వారికి అందుబాటులో ఉన్నా గ్రామీణ ప్రాంత ప్రజలకు మాత్రం పోలీసు సేవలు చాలా దూరంగా ఉన్నాయని మండల ప్రజలు పేర్కొంటున్నారు. మండల కేంద్రంలో పోలీసు స్టేషన్ ఏర్పాటుకు సంబందిత అధికారులు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.



త్రిపురాపురంలో పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న డిప్యూటీ ఎంపీడీవో సత్యనారాయణ

గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలి

● డిప్యూటీ ఎంపీడీవో సత్యనారాయణ

నూజెండ్ల, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలని డిప్యూటీ ఎంపీడీవో ఎస్ సత్యనారాయణ అన్నారు. గురువారం మండలంలోని త్రిపురాపురం గ్రామంలో సమిత్వ సర్వే పనులను పరిశీలించి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయ కార్యదర్శులు ఎస్‌కే రబ్బానీ, అరుణ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి స్త్రీ శక్తి పథకం అమలు

● జిల్లా ప్రజా రవాణా అధికారి అజిత కుమారి

నరసరావుపేట టౌన్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్త్రీ శక్తి పథకం ఏపీఎస్ఆర్‌టీసీలో రాష్ట్రమంతటా శుక్రవారం నుంచి అమలు చేయటం జరుగుతుందని పల్నాడు జిల్లా ప్రజా రవాణా అధికారి టీ అజితకుమారి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ స్త్రీ శక్తి పథకాన్ని పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డనరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ ఐదుర కాల బస్సులలో సేవలు వర్తిస్తాయన్నారు. నాన్‌స్టాప్ సర్వీసులు, ఇంటర్‌స్టేట్ సర్వీసులు మినహా అన్ని ఎక్స్‌ప్రెస్ సర్వీసులలో అమలు చేయబడతాయన్నారు. రాష్ట్రమంతటా బాలికలకు, మహిళలకు, ట్రాన్స్‌జెండర్లకు పథకం అమలవుతుందన్నారు. పల్నాడు జిల్లాలో 439 బస్సులు ఉంటే అందులో 360 బస్సులలో ఈ స్త్రీ శక్తి పథకం అమలవుందన్నారు. ఈ స్త్రీ శక్తి పథకాన్ని నరసరావుపేట బస్‌స్టేషన్‌లో శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు ప్రారంభించటం జరుగుతున్నారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, కలెక్టర్ పీ అరుణ్‌బాబు ప్రారంభిస్తారన్నారు.

పాల ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ

ఈపూరు, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొచ్చర్లలో సంఘం డెయిరీ పాల ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ గురువారం చేశారు. 70 మంది సభ్యులకు నాలుగు లక్షల రూపాయల బోనస్ పంపిణీ చేసినట్లు వినుకొండ సంగం పాలశీతలీకరణ కేంద్రం కేంద్రం మేనేజర్ మక్కెన జానకీరామ్ తెలిపారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ పాల ఉత్పత్తిదారులకు సంగం డెయిరీ అభివృద్ధి పథకాలను అందిస్తోందన్నారు. ఇన్సూరెన్స్, బోనస్ తోపాటు ఉత్పత్తిదారుల పిల్లల చదువు విషయంలో కూడా సాయం చేస్తుందన్నారు. కార్యక్రమంలో సంగం డెయిరీ డైరెక్టర్ గడిపూడి ఆంజనేయులు, సాగు నీటి సంఘం అధ్యక్షుడు నెల్లూరి శాంతారావు, సూపర్‌వైజర్ నాదెండ్ల రామకృష్ణ, మచ్చ వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.

నేడు నరసరావుపేటకు మంత్రి మనోహర్ రాక

● జనసేన రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ జిలానీ

నరసరావుపేట టౌన్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15న పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటకు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వస్తున్నారని జనసేన రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ జిలానీ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నరసరావుపేట పర్యటనలో ప్రభుత్వ లాంఛనాలతో జాతీయజెండా ఆవిష్కరణ చేస్తారన్నారు. శుక్రవారం ఉదయం 7గంటలకు మంత్రి మనోహర్‌కు రానున్నారని, ఉదయం ర్యాలీగా వెళ్లి స్వాగతం పలకాలన్నారు. కార్యక్రమాన్ని విజయవతం చేయడానికి జనసైనికులు, వీర మహిళలు తరలి రావాలని విజ్ఞప్తి చేశారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని గేదె మృతి

రొంపిచర్ల, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొనకంచివారిపాలెం గ్రామానికి చెందిన పొనుగోటి వెంకటేశ్వర్లుకు చెందిన గేదె బుధవారం రాత్రి మృతి చెందింది. సుబ్బయ్యపాలెం అడ్డరోడ్డు వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొనటంతో మృతి చెందినట్టు బాధితుడు పేర్కొన్నారు. గేదె విలువ రూ.60వేలు ఉంటుందని తెలిపారు. గురువారం గేదెను సంగం డెయిరీ వైద్యులు పరిశీలించారు.